THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT.

Fifty-third day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 4th August, 1962.

THE HOUSE MET AT HALF POST EIGHT OF THE CLOCK

[MR. SPEAKER IN THE CHAIR]

ORAL ANSWERS TO QUESTIONS

KOTWAL OF KONGALA VILLAGE

801—

*1258 *Q—Sri Mohd Tahaseel (Bhadrachalam)* : —Will the hon. Minister for Revenue be pleased to state

(*a*) the amount of salary per month being paid to the Kotwal of 'Kongala village', Nugoor taluk, Khammam district, and

(*b*) whether it is fact that the salary is being paid once in a year instead of paying the same, monthly ?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy) —

(*a*) The Kotwal of Kongala village in Nugoor taluk is being paid honorarium at the rate of Rs. 12 P.A. (i.e., 1 per month).

(*b*) Yes, Sir.

(శ్రీ) మహమ్మద్ తహశీల్ :—అక్కడ ఉంచే అన్ని పనులు, 4, 5 గ్రామాలలో జరిగేటటువంటి పనులు అన్ని ఆ కొత్వాలే నిర్వహిస్తున్నాడు. అట్లాంటప్పుడు నెలకు ఒక రూపాయి చొప్పున జీతము ఇవ్వడం ఏమి న్యాయము ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — అది చాలా అన్యాయమే అందుకొరకే ప్రభుత్వము ఆలోచిస్తున్నది దీనిని సాధ్యమైనంత త్వరలో సరిదిద్దాలని.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భోనగిరి) —అది కూడా సంవత్సరానికి ఒకే సారి ఇస్తారని, ఏ మాసము వేతనము ఆ మాసానికి ఇవ్వడంలేదని అంటున్నారు కనీసం మున్ముందు అయినా, ఏ మాసము వేతనము ఆ మాసము ఇవ్వడానికి పూనుకొంటారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—అది ఎప్పుడో సుధ్యప్రదేశ్ కంటె పూర్వము Central Provinces లో ఉన్నప్పుడు ఇచ్చిన ఉత్తరువులు. కె. ఎల్. నరసింహారావుగారు ప్రశ్న వేసినప్పుడు ఈ విషయం గురించి చెప్పాను. కేవలం ఇదేకాదు. మాల్గుజారీ system అనే revenue system అనేది ఇంకా అక్కడే ఉన్నవి. రైతులకు పట్టాలు లేవు, చాల ఇబ్బంది పడుతున్నారు. Administrative units, revenue villages కూడా చాల చిన్న చిన్నవి ఉన్నాయి. వీటన్నింటిలో సాధ్యమైనంత త్వరలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వము ప్రయత్నంచేస్తున్నది. కేవలం ఇక్కడనే కాదు భద్రాచలం తాలూకాలో వ్యవహారం కూడా చాల ఉన్నది. అక్కడ కూడా వేతనాలు చాలా తక్కువగా ఉన్నవి. ఇంతవరకు జాప్యం జరిగినందుకు శోచనీయము త్వరగా action తీసుకోబడుతుందని మనవిచేస్తున్నాను

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ).—ఈ కొత్వాలు duties ఏమిటో కాస్త సెలవిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—ఇప్పుడు మన కాల్సా ప్రాంతాలలో village servants చేస్తున్న పని అంతా వీళ్లు కూడా చేస్తూ ఉంటారు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ).—ఇది వరకు జాప్యం జరగడం శోచనీయమని మంత్రిగారు అన్నారు కాని వారి సమాధానాన్ని బట్టి చూస్తే ఇంకా ఎక్కువ జాప్యం జరిగే ప్రమాదం ఉన్నది ఎందువల్లనంటే, ఈ revenue villages అన్నీ re-arrange చేసి, re-distribute చేసి, మిగాతా మార్పులన్నీ చేసిన తరువాతనే ఈ కొత్వాలుకు ఒక రూపాయి నుంచి ఎక్కువ ఇవ్వడం ఆలోచిస్తారు అన్నమాట. కనుక, ఈ కార్యక్రమం అంత పూర్తి అయ్యేవరకు అతడు ఈ రూపాయ జీతముతోనే బ్రతకవలసిందేనా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.—ఇది చాలా అన్యాయమని, ఇది వరకే మనవిచేసినాను. అంతకుముందు ఆ ఒక రూపాయి కూడా లేకుండా ఘోరంగా ఉండెను. ఇప్పుడు ఈ రెంటింటిని సరిదిద్దవలసిన అవసరం ఉన్నది. ఇది చాల అలస్యం మాత్రం జరగదు. ఒక వేళ ఏదైన శాసనం కావడంలో జాప్యం జరిగేటట్లయితే, ఈ లోపల executive orders గాని లేక గౌరవ సభ్యులందరు సహకరిస్తే, ఒక ordinance గాని issue చేయడానికి అభ్యంతరం లేదు. లేక పోతే 1957 లో వచ్చిన Village Officers Enquiry Committee Report ను అనుసరించి interim relief ఏమైనా ఇవ్వటానికి అవకాశం ఉన్నదేమో చూస్తాను. — I will certainly look in to the matter

(శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు — ఇప్పుడు ఈ revenue villages ను redistribute చేయడం మొదలగునదంతా చేయడంలో తప్పకుండా ఆలస్యం జరుగుతుంది అందుచేత అంతవరకు wait చేయకుండా మంత్రిగారు చెప్పినట్లు 1957 లో వచ్చిన report ప్రకారం అయినా సరే, వారికి interim relief ఇవ్వడానికి వెంటనే చర్యలు తీసుకొంటారా?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — వెంటనే వారికి interim relief ఇవ్వడానికి చూస్తాము

(శ్రీ మహమ్మద్ తహశీల్ — నూగూరు తాలూకానుంచి ఏ ప్రశ్నవచ్చినా అది మధ్యప్రదేశ్ లో ఉన్నప్పటినుంచి జరుగుతున్నటువంటిది, అందువల్ల జాప్యం జరిగిందని ఈ ఆంధ్ర చట్టాలు దానికి వర్తించడంలేదని అంటున్నారు అయితే దానిని మధ్యప్రదేశ్ నుంచి తీసుకొని 30, 40 సంవత్సరాలైంది అసలు మనకు స్వతంత్రం వచ్చి 15 సంవత్సరాలైంది. అప్పటినుంచి కూడా, ఆ పాత Rules adopt చేస్తూ అది మన రాష్ట్రంలో ఉన్నదనే విషయం కూడా గుర్తించక పోవడం చాలా విచారకరము. మిగతా రాష్ట్రాలన్నీ కూడా తమకు ఇంకా ఎక్కువ ప్రదేశాలు కావాలని ఆందోళన చేస్తూఉంటె, మనము ఉన్నదానిని కూడా neglect చేయడం భావ్యం కాదు. కాబట్టి దాని విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకొని, అవసరమైతే ఒక ordinance అయినా చేయండి.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — అది చాలా దురదృష్టకరమని, విచారకరమని మనవిచేశాను ఏదో అప్పటినుంచి కూడా జాప్యం జరిగింది. ఎందుకు జరిగిందో నాకు మాత్రం అర్థం కావడంలేదు అది తీసుకొని 30, 40 సంవత్సరాలు అయిందని అంటున్నారు కాదు 1901 లోనే ఇక్కడికి వచ్చింది. మీరు చెప్పినదాని కంటె ఇంకా ఆలస్యం జరిగింది.

Lands to Harijans in Nagarkurnool Taluk

802—

*1473 (A) *Q—Shri P Mahendranath (Nagarkurnool)*.—Will the hon. Minister for Revenue be pleased to state:

(*a*) the extent of Government land for which pattas have been issued so far in Nagarkurnool taluk, Mahbubnagar district,

(*b*) the number of Harijans and other Backward classes among those who were given the pattas and the total extent of land given to them;

(*c*) the number of petitions under enquiry at present;

(*d*) when the said petitions have been received in the Tahasil office; and

(*e*) the reasons for such abnormal delay?

Sri N. Ramachandra Reddy --

(*a*) 10,878 Acres 21 Guntas dry and 807 Acres 02 Guntas wet

(*b*) Out of the areas, mentioned at (a), an extent of 5622 04 Guntas has been assigned to 1931 Harijans, 3750 04 Guntas to 1282 Backward Classes persons

(*c*) *and* (*d*) 34 applications received prior to 1-4-1962 are pending in Taluk Office as the proposals submitted by the Revenue Inspector were incomplete and also due to the fact that the applicants have failed to submit documentary evidence in support of their claims Notices have been issued to the applicants to produce the same for early disposal

Further 100 applications received after 1-4-1962 are pending disposal and these applications have been sent to the Revenue Inspector for necessary action.

(*e*) In view of the facts mentioned above there is no abnormal delay

శ్రీ పి. మహేంద్రనాథ్ – ఈ హరిజనులు, తదితర ఎనుకబడిన వీద ప్రజలు వారు ఎంత భూమి సాగుచేస్తున్నారో అంత భూమికి వాళ్ళకి పట్టాలు ఇవ్వక 1, 2 ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇవ్వడం వల్ల ఈ విస్తీర్ణం తగ్గి పోయింది. కనుక, వారు దున్నే భూమి అంతటికి తిరిగి పట్టాలు ఇవ్వడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎన్, రామచంద్రారెడ్డి:– ఇప్పుడు ఆ figures నేను చెప్పాను. మొత్తము పదివేలు పైచిల్లర ఎకరాలలో దాదాపు 9,300 ఎకరాలు హరిజనులకు backward classes కు ఇవ్వడం జరిగింది. కనుక దానిలో హరిజనులకు అన్యాయం జరిగిందనేది మాత్రం లేదు

శ్రీ పి. మహేంద్రనాథ్ – నేను అన్యాయం జరిగిందని అనలేదు. వారు సాగుచేస్తున్న భూమి మొత్తము వాళ్ళకు assign చేయడంలేదు. అయిదు ఎకరాలు వాళ్లు దున్నితే, 2 ఎకరాలకు, 1½ ఎకరాలకు పట్టాలు ఇచ్చి మిగతాది వదలివేస్తున్నారు ఆ భూమిని పొందే అర్హత వాళ్లకు ఉన్నప్పుడు, ఆ విధంగా G O ఉన్నప్పుడు, ఎందుకు ఆ భూమిని అంతటిని వాళ్ళకు ఇవ్వకుండా వదిలి వేస్తున్నారు. ఈ విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి – ఏదైనా specific cases లో ఈ విధంగా అన్యాయం జరిగిందని అది ప్రభుత్వ దృష్టికి తెస్తే, విచారణ చేయడం జరుగు తుంది అంతేకాని vague గా generalise చేసి చెప్పితే ఉపయోగంలేదు. మరి ఆ భూములు ఎవరి possession లో ఉన్నాయో వాళ్ళకే సామాన్యంగా ఇవ్వాలని రూల్సు ఉన్నాయి దాన్ని అనుసరించే ఆ పంపిణీ జరుగుతున్నది. ఆ విధంగా కాకుండా వేరే విధంగా జరుగుతూ ఉంటే అది ప్రభుత్వ దృష్టికి తెస్తే, విచారించబడుతుంది.

UNIFORM ASSESSMENT SYSTEM

803—

*1521 *Q—Sri A Ramachandra Reddy* —Will the hon Minister for Revenue be pleased to state·

the action taken by the Government on the recommendations of the Ananthaiaman Committee for the integration of the assessment system in Andhra and Telangana regions and introducing a uniform system ?

Sri N Ramachandra Reddy:—

(1) *Dry assessments*·—As the Committee has recommended that there is no disparity in the dry rates in both the regions, no action is taken

(2) *Wet assessments* —The Government did not accept the recommendations of the Committee in toto

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి - తెలంగాణాలో wet lands పైన అధిక పన్నుల భారము ఉన్నదని అనంతరామన్ కమిటీ చాల స్పష్టంగా చెప్పింది. దాని విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకొన్నది?

(శ్రీ ఎన్, రామచంద్రారెడ్డి - ఇప్పుడు ఈ additional wet assessment బిల్లు వచ్చినప్పుడు దానిని మనము పూర్తిగా తుణ్ణంగా చర్చించుకొన్నాము. Rationalisation చేయడానికి, 100 percent కాకపోయినా, కొంతవరకైనా rationalise చేయడానికే ఆ maximum పెట్టుకొని, classification లో కూడా ఆవిధంగానే అవకాశం కల్పించుకోవాలని ప్రయత్నం చేసుకొంటున్నాము.

(శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు) - అనంతరామన్ కమిటీ report ప్రకారంగా తెలంగాణాలో పెచ్చు పన్ను భారము ఉన్నదని చెప్పారు. కాని, ఇప్పుడు, ఈ additional assessment వల్ల, ఇంకా ఎక్కువ పన్ను భారము అయి, maximum వరకు వచ్చిన మాట వాస్తవమే కదా?

(శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి:- ఇప్పుడు ఈ rationlisation సిద్ధాంతము 100 percent జరిగిందని నేను మాత్రం చెప్పలేను. ఏమైనప్పటికీ తెలంగాణాలో ఇది 100 percent effect లోకి రావడంలేదు. కొన్ని పెద్ద పెద్ద projects ఏవైనా వస్తే అప్పుడు వాటిక్రింద రావచ్చునేమో ఇప్పుడు 7 రూపాయలు, 8 రూపాయలు rate ఉన్నది. అది మూడవ classification లో వచ్చినట్లయితే 12 రూపాయల వరకు పోతుంది. మరి ఆ విధంగా 2వ classification లో చూచుకొన్నప్పటికి, 11, 12 రూపాయలు ఉన్నటువంటిది. 15 రూపాయలు వరకే పోతుందిగాని పూర్తిగా cent precent కు రావడంలేదు. Maximum కు పోతున్నమాట వాస్తవమేగాని, పూర్తిగా cent percent effect లోకి రావడం లేదు.

(శ్రీ) కె. యల్. నరసింహారావు (ఎల్లందు):— ఇప్పుడు land assessment నూతన పద్ధతులద్వారా తీసుకురావటానికి ప్రభుత్వం experiment మొదలు పెట్టింది కాని అనంతరామన్ రిపోర్టులో wet కు పన్నులు ఏవిధంగా విధించాలనేది సూచించారు. అట్లాగే dry కి అదనపుపన్నులు విధించటం న్యాయంకాదని, సర్‌చార్జి పెంచండని అన్నారు. wet land ను categorise చేసి, ఏ soil కు ఎంత విధించాలో నాలుగయిదు రకాలు సూచించటం జరిగింది. దానిని ప్రభుత్వం ఎందుకు దృష్టిలోకి తీసుకొనలేదు? వేరేపద్ధతి చేపట్టవలసిన అవసరం ఎందుకు వచ్చింది?

(శ్రీ) యన్. రామచంద్రారెడ్డి — దానిని నూరుపాళ్లు ప్రభుత్వం అంగీకరించలేదు అయితే అనంతరామన్ కమిటీ రికమండేషన్సు చాలరకాలు ఉన్నవి. Some of the recommendations are only observatory in nature and some of the recommendations are only advisory. The recommendations are there and Government might accept or might not accept. వాటన్నింటి దృష్ట్యా ఆ సూత్రాలను ప్రభుత్వం కొంతవరకు గ్రహించి అమలులో పెట్టటానికి ప్రయత్నించింది

(శ్రీ) బి శ్రీరామమూర్తి (విజయనగరం).— Wet assessment కు సంబంధించిన మేరకు అనంతరామన్ కమిటీ రిపోర్టును *in toto* accept చేయలేదని అన్నారు. అయితే accept చేసిన అంశాలు ఏమిటి?

(శ్రీ) యన్. రామచంద్రారెడ్డి.— "There is a wide disparity in the wet assessment in both the Telangana and Andhra regions" - అని సిఫార్సుచేశారు. అయితే maximum water rates ఇవన్నీ కలిపితే రు 17/- లకి, 50 న.పై. లకి కూడ పెంచించటానికి అవకాశం ఉన్నదని చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో 25% ఎక్కిస్తే బాగుంటుందని, ఆంధ్రప్రాంతంలో undertaxation ఉన్నదికనుక బాగా పెంచిస్తే బాగుంటుందని సూచించారు. వీటన్నింటిదృష్ట్యా ఎంతవరకు rationalise చేయగలుగుతామో పరిశీలించి additional taxation resources augment చేయటానికి అవసరం ఉంటుందని, కొంతవరకు ఆ రికమెండేషన్సును అంగీకరించి, వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ అడిషనల్ ఎసెస్‌మెంట్ బిల్ తీసుకురావటం జరిగింది.

(శ్రీ) కె. గోవిందరావు (అనకావల్లి) — చాల సమగ్రంగా ఆలోచించి ఈ Additional Assessment Bill తెచ్చామన్నారు. దానివల్ల uniformity రాష్ట్రం మొత్తంమీద పెరిగిందా, తగ్గిందా?

(శ్రీ) యన్. రామచంద్రారెడ్డి — పెరగాలనే తీసుకువచ్చాము

(శ్రీ) చావిలాల గోపాలకృష్ణయ్య.— అనంతరామన్‌కమిటీ - basic గా net income మీద ఆధారపడి పన్ను నిర్ణయించమన్నారు. ఇప్పుడు uniformity అంటూ క్రిందివాటినికూడ పైకి తీసుకుపోతున్నారు. ఆ కమిటీ రికమెండేషన్సు ప్రభుత్వం accept చేసినవి బల్లమీద పెట్టెదరా?

Sri N Ramachandra Reddy:— That is a very big question. The report consists of 773 pages and the recommendations are of varied nature. Some of them are observatory I have no objection to place the recommendations that have been accepted by the Government, on the Table of the House when the next session meets.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — వారి basic recommendation net income మీద ఆధారపడి పన్ను వేయాలన్నారు దానిని గురించి ఏమిచేశారు ?

(శ్రీ యన్. రామచంద్రారెడ్డి — నికరాదాయంలో పెరుగుదల ఉన్నదనే basis తో పోతున్నాము పెరగలేదనుకొన్నప్పుడు ఈ బిల్లు అవసరంలేదు. నికరాదాయం కొంత percentage పెరిగిందనే ఉద్దేశంతోను, సెటిల్‌మెంటు జరిగి చాలరోజులక్రిందట వేయబడిన assessments అనేదృష్టితో ఇప్పుడు మార్పు అవసరమని ఈ బిల్లు తెచ్చారు.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల) — అన్నింటికీ 100% పెరగలేదన్నారు. ఇప్పుడు ఈ బిల్లుక్రిందవచ్చే భూములలో ఏ pertentage భూమికి 100% అవుతుంది, ఏ percentage భూమికి 100% కన్న తగ్గుతుంది, ఏ percentage భూమికి 100% పన్ను పెంచుఅవుతుంది ?

(శ్రీ యన్. రామచంద్రారెడ్డి —మూడు రోజులనుంచి చర్చ చేస్తున్నాము. గౌ. సభ్యులే సెలవిచ్చారు—ఈ తరానికి ఇంత per cent ఎక్కువ అవుతుందని మెజ్యూలు, వారే చదివారు. ఇప్పుడు తెలంగాణా విషయంలో మనవి చేశాను.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం·—తెలంగాణా గురించే చెప్పండి.

(శ్రీ యన్. రామచంద్రరెడ్డి —First Category కి 100% ఎక్కువ అయినదనేమాట వాస్తవమని అంగీకరించాను. దానికి కారణాలు — assured water supply, ప్రాజెక్టు ఉన్నవని, first class sources లో వేశారు. 100% కంటె కూడ ఎక్కువ కావటానికి వీలున్నది

(శ్రీ బి. శ్రీనివాసరెడ్డి (బన్వాడ) —షాలిగౌరారం, అసఫ్‌నహర్ ప్రాజెక్టు క్రింద 8 రూపాయలు రేటు ఉన్నది, 20 రూపాయలు వేస్తే 150% అవుతుంది. దానిని 100% కు గాని, అంతకన్న తక్కువగాని చేస్తారా? తెలంగాణా ప్రాంతంలో 100% కన్న (ఒకటి రెండు చోట్ల తప్ప) పెంచు కావటంలేదని చెప్పారు.

(శ్రీ యన్. రామచంద్రరెడ్డి·—Water resources చూచుకొని first class category క్రింద వచ్చేదానిలో 100% కంటె ఎక్కువ అవుతుందనే మనవి చేశాను. తక్కువ అవుతుందని చెప్పలేదు.

Tax Collections in Panchayats

804—

*1112 *Q*—*Sri A. P Vajravelu Chetti* [*Put by Sri A. Sarvaeswara Rao* (*Eluru*)]— Will the hon. Minister for Planning be pleased to state ;

(*a*) the number of Panchayats (district-wise) which have not collected any taxes for more than 3 years now; and

(*b*) whether the Government propose to surcharge the presidents of such panchayats?

[*The Minister for Labour and Transport deputised the Minister for Planning and answered the questions*]

The Minister for Labour and Transport (Sri B. V. Gurumurthy) -

(*a*) A statement showing the particulars is placed on the Table of the House

(*b*) Action will be taken by the Assistant Examiners of Local Fund Accounts in respect of Andhra area. There is no provision in the Andhra Pradesh (Telangana Area) Gram Panchayats Act, 1956 to surcharge Sarpanchas

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

S No	*Name of the District.*	*Number of Panchayat which have not collected any taxes for more than 3 years.*
1.	Srikakulam	29
2.	Visakhapatnam	3
3.	East Godavari	5
4	West Godavari	Nil.
5	Krishna	Nil
6	Guntur	5
7	Nellore	72
8	Chittoor	129
9	Cuddapah	65
10	Kurnool	111
11	Anantapur	90
12.	Hyderabad	28
13.	Nizamabad	Nil.
14.	Karimnagar	Nil.
15.	Nalgonda	Nil
16	Medak	53
17.	Khammam	6
18.	Warangal	Nil.
19.	Mahaboobnagar	Nil.
20.	Adilabad	127
	Total	782

శ్రీ ఎ సర్వేశ్వరరావు.—732 పంచాయితీలు ఇచ్చారు. రావలసిన మొత్తం ఎంత? పూర్తిగా వచ్చిన పంచాయితీల వారిని ప్రోత్సహించటానికి అదనపు సౌకర్యాలు కలుగచేస్తారా?

శ్రీ బి వి. గురుమూర్తి —వివరాలు ఒక్కొక్క జిల్లాకు ఇచ్చారు. మొత్తం ఆదాయం ఈ ప్రశ్నలో అడగలేదు

శ్రీ ఎ రామచంద్రరెడ్డి —తెలంగాణాలో పంచాయితీ కమిటీ మూడు నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడినాయి. ఆనాటినుంచి ఈనాటివరకు పంచాయితీ కమిటీలు taxes వసూలు చేయటంగాని, ప్రజలు పన్నులు యివ్వటంగాని అలవాటు పడనందున 70, 80, % పంచాయితీలు పన్నులు వసూలుచేయలేదు. గవర్నమెంటు అవి మాఫ్ చేసే విషయంలో ఆలోచిస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి —మాఫ్‌చేసే సమస్యలేదు. 114 పంచాయితీలు పన్నులు విధించలేదు. వారిపైన తగిన చర్య తీసుకొనుటకు ప్రస్తుతం ఉండే గ్రామ పంచాయితీల చట్టంలో వీలులేదు. Integrated Act లో అటువంటిది ఏదైనా చేసుకుంటే సాధ్యం అవుతుంది.

శ్రీ వి విశ్వేశ్వరరావు (మైలవరం) —పన్నులు వసూలుకాని పంచాయితీల ప్రెసిడెంట్సు మీద ఏమి action తీసుకొంటారు?

శ్రీ బి. వి. గురుమూర్తి.—తెలంగాణావరకు వీలులేదు ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి ప్రెసిడెంట్సుపైన సర్‌చార్జి విధించటానికి ప్రభుత్వం పూనుకుంటుంది.

శ్రీ బి శ్రీరామమూర్తి.—ఆ పంచాయితీలు పన్నులు విధించలేదా? విధిస్తే వసూలు చేయలేదా? వసూలు చేయటంలో ప్రత్యేకించి చిక్కులు ఉన్నవని represent చేశారా? ప్రభుత్వం ఏమి చర్యతీసుకున్నది?

శ్రీ బి వి. గురుమూర్తి —ఈ information, Commissioner of Panchayat Raj ఇచ్చారు ఇంతవరకు విధించలేదు వసూలు కాలేదు అని ఉన్నది ఎందుకు విధించలేదో—Assistant Commissioner of Local Funds వారి accounts పరిశీలించి ఎవరిపైన బాధ్యత పెట్టాలో పెట్టి, వసూలు చేయటానికి ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి).—3 సంవత్సరాలనుంచి వసూలు కాలేదని చెబుతున్నారు. Integrated Act వచ్చేదాకా ఆగుదామనే కంటె ఇదివరకే బాధ్యత వహించి వసూలుచేసి యుండవలసినదికదా? ఎందుకు చేయలేదు?.

శ్రీ బి. వి. గురుమూర్తి.—మూడు సంవత్సరాలనుండి వసూలు చేయని గ్రామ పంచాయితీల జాబితా జిల్లావారీగా యివ్వాలని ఉన్నది.మిగతా వివరాలు అడగలేదు. అవి క్రొత్తగా నిర్మాణము అయినవి గనుక కొంత జాప్యం అవుతోంది. ఎన్నో కారణాలు చెబుతారు. పంచాయితీ ప్రెసిడెంట్సు కొందరు చదువుకోనివారు కూడ ఉంటారు. వారిని educate చేయాలి. ఇది mandatory

provision, తప్పనిసరిగా విధించే పన్నులు, ఆవిధి నెరవేర్చాలని ఒక కర్తవ్యాన్ని వారి దృష్టికి తీసుకురావటం పదేపదే జరుగుతోంది.

(శ్రీ సి బాలిరెడ్డి (పులివెందుల).— ఆంధ్ర ప్రాంతంలో వసూలుచేయలేనటువంటి ప్రెసిడెంట్స్ పైన సర్చార్జి వేస్తామంటున్నారు. అది అన్యాయము. ప్రెసిడెంట్స్ జీతంభత్యం లేకుండా పనిచేసేటటువంటివారు, ఇటువంటి వారిపై సర్చార్జి వేయటం చాలా పొరపాటని భావిస్తారా?

(శ్రీ బి. వి. గురుమూర్తి.— యాక్టులో ఉన్నది పొరపాటు అనటానికి వీలులేదు. అవసరంఉంటే యాక్టును సవరించి మార్పుచేయవచ్చును. వారికి తెలియని విషయాలుగనుక, జనరల్‌గా మాఫీ చేస్తాము—అన్నది లేదు యాక్టులో ఉన్న ప్రొవిజన్స్ అమలులో పెట్టటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుంది.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు — పంచాయితీబోర్డు ప్రెసిడెంట్స్‌లో చాలా మంది చదువుకోనివారు ఉంటారు. వారికి ఈ పన్నులు ఎలా వేయాలి ఎలా వసూలుచేయాలి అన్నది తెలియకపోవచ్చును ప్రతి బ్లాకులో ఉన్నటువంటి పంచాయితీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పంచాయితీ ప్రెసిడెంట్స్ దగ్గరకువెళ్లి "ఇట్లా చేయాలి" అని ఏదైనా నేర్పారా? నేర్పిన తర్వాతకూడ పంచాయితీ ప్రెసిడెంట్స్ చేయటం లేదా? ఈ విషయాలేమీ గమనించకుండా, పంచాయితీ ప్రెసిడెంట్స్‌పై సర్చార్జివేయటం సరైనదికాదని ప్రభుత్వం భావించి, ఆ ప్రెసిడెంట్స్‌కు యీ విషయాలన్నీ నేర్పవలసిన బాధ్యత పంచాయితీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌పై ఉన్నదని (ప్రభుత్వం) గుర్తింపులోకి తీసుకొంటుందా?

(శ్రీ బి వి. గురుమూర్తి.— ఇదివరకే అక్కడ ఉన్న స్టాఫ్ పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్స్‌ను ఎడ్యుకేట్ చేయటం జరిగింది. తిరిగి ఆ బ్లాకులో ఉన్న ఆఫీసర్స్‌కు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌కు పంచాయితీ రాజ్య కమీషనర్ ఉత్తరువు చేయటం జరిగింది. పంచాయితీబోర్డు ప్రెసిడెంట్స్ యొక్క విధులుగురించి, వారి కర్తవ్యం గురించి అక్కడి పంచాయితీబోర్డు ప్రెసిడెంట్స్‌కు బాగా తెలియ జెప్పాలని ఉత్తరువులు జారీచేయబడినవి.

Pay Scales of Panchayat Samithi's Staff

805—

*1813 *Q—Sri P Satyanarayana (Palvancha).*— Will the hon. Minister for Planning be pleased to state :

(*a*) whether the Government were in receipt of the recommendations made by the Kothagudem Panchayat Samithi in Khammam district regarding implementation of equal pay scales to the staff employed by the Panchayat Samithis along with those employed by the State Government ; and

(*b*) If so, the action taken thereon ?

Sri B. V. Gurumurthy.—

(*a*) No, Sir.

(*b*) Does not arise.

శ్రీ పి సత్యనారాయణ – కొత్తగూడెం పంచాయితీ సమితి ప్రభుత్వానికి రికమెండ్ చేసింది. ఆ సమావేశంలో నేనుకూడ పాల్గొన్నాను ఆ పంచాయితీ సమితి ప్రభుత్వానికి రికమెండ్‌చేసి పంపి రెండు నెలలకు పైగా అయింది. ఆ పంచాయితీ సమితికి వ్రాసి కనుక్కొంటారా?

శ్రీ బి వి. గురుమూర్తి – కొత్తగూడెం పంచాయితీసమితి కోరినట్లుగా ఇంతవరకు డిపార్ట్‌మెంట్ వారికి ఇన్‌ఫర్మేషన్ రాలేదండి. ఈ ప్రశ్న వచ్చిన తర్వాతకూడ నేను తిరిగి డిపార్ట్‌మెంట్‌వారిని కనుక్కోవటం జరిగింది. అటు వంటిదేమీ వారికి ముట్టలేదని డిపార్ట్‌మెంట్ వారియొక్క ఇన్‌ఫర్మేషన్.

శ్రీ జె. వెంగళరావు (వేములవాడ)–ప్రతి పంచాయితీసమితి, జిల్లా పరిషత్ తన ఇష్టంవచ్చినట్లు తన సిబ్బందికి జీతాలు ఇవ్వటానికి ఇప్పుడు అవకాశంలేదు. ఆవిధంగా తన ఇష్టంవచ్చినట్లు తన సిబ్బందికి జీతాలు ఇవ్వటానికి ప్రతి పంచాయితీ సమితికి, జిల్లా పరిషత్‌కు ఉన్నదా? ఆవిధంగా ఏవైనా పంచాయితీసమితులుగాని జిల్లా పరిషత్‌లుగాని తమ సిబ్బంది జీతాల విషయంలో ప్రభుత్వానికి రికమెండ్ చేశాయా?

శ్రీ బి వి గురుమూర్తి – ప్రతి పంచాయితీ సమితి సిబ్బందికి వేరే జీతాలు ఉంటాయి అన్నది కాదండి గవర్నమెంట్ సర్వెంట్స్‌కు ఇస్తున్నట్లు, లోకల్ బాడీస్‌కుచెందిన స్టాఫ్‌కుకూడ బేసిక్ సాలరీలో డి ఎ మెర్జ్ చేయాలని నిర్ణయం జరిగింది. అయితే టీచర్స్ విషయంలో ప్రభుత్వం నూటికి 50 వంతులు డి. ఎ. బేసిక్ సాలరీలో కలుపవలెననగా ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌వారు నూటికి నూరువంతులు కలుపవలెనని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌ను కోరటం జరిగింది ఇంతవరకు ఆ విషయంలో ఆ రెండు డిపార్ట్‌మెంట్స్ ఏకాభిప్రాయానికి రాలేక పోవటంవలన యీ జాప్యం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం)– పంచాయితీసమితి నుండి ప్రత్యేకంగా విజ్ఞప్తి రాకపోయినప్పటికీ, ఆ సమితిలో ఉన్న స్టాఫ్‌కు వేతనాల్ని నిర్ణయించే ప్రతిపాదన ఉన్నదా? ఇంతకుముందే ఫిక్స్ చేయకపోతే తొందరగా ఫిక్స్ చేయటానికి ఎందుకు చర్యలు తీసుకోకూడదు?

శ్రీ బి. వి. గురుమూర్తి:- ఒక్క టీచర్స్‌కుతప్ప, మిగతా స్టాఫ్‌కు ఫిక్సేషన్ ఇదివరకే జరిగింది. టీచర్స్ స్కేల్ ఫిక్సేషన్‌కు జరుగుతున్న జాప్యానికి కారణం మనవిచేశాను.

శ్రీ డి. వెంకయ్య (మధిర)– అధ్యక్షా, పంచాయితీ సమితులయొక్క మెటర్‌నటీ సెంటర్స్‌లోఉండే మిడ్‌వైఫ్ జీతం ఎంత? ఇదివరకు ఎక్స్-జిల్లా బోర్డులలో ఉన్న మెటర్‌నటీ సెంటర్స్‌లో ఉన్న మిడ్‌వైఫ్ జీతంఎంత?

శ్రీ బి. వి. గురుమూర్తి –మిడ్‌వైఫ్ జీతంఎంత ఉన్నదో ఆ ఇన్‌ఫర్మేషన్ నాదగ్గరలేదు. గౌరవ సభ్యులు ప్రత్యేకప్రశ్న వేస్తే సమాధానం చెప్పగలను.

BAGADIGEDDA ANICUT

806—

*238 Q.—*Sri G Suryanarayana (Ramathirtham)*:—Will the hon Minister for Irrigation and Power be pleased to state;

(*a*) whether any proposal is under consideration of the Government for the construction of Bagadigedda anicut in Vizayanagaram taluq Visakhapatnam district;

(*b*) if so, the estimated amount therefor;

(*c*) the site selected for the purpose, and

(*d*) the extent of land in which paddy is being cultivated under the said anicut ?

The Minister for Irrigation and Power (Sri A. C. Subba Reddy) —

(*a*) There is a proposal under consideration for Gadigedda Anicut Schme in Vijayanagaram taluk and not Bagadigedda.

(*b*) Rs. 6 81 lakhs.

(*c*) A place five furlongs down stream to the south of Tatavari Kattali village

(*d*) About 568 acres of the existing ayacut under the tanks is proposed to get assured supplies by the anicut scheme The total area that is estimated to be benefitted by the scheme is 1225 acres

(ఎ) విజయనగరం తాలుకాలో గడిగడ్డ ఆనకట్ట స్కీముకు ఒక ప్రపోజల్ ఉన్నది. దాని పేరు గడిగడ్డకాని, బగడిగడ్డకాదు.

(బి) 6 లక్షల 81 వేల రూపాయలు.

(సి) తాటివారి కట్టెల విలేజ్‌కు ఐదు ఫర్లాంగులు క్రింద యీ స్కీము ఉంది.

(డి) ఇప్పుడు సాగవుతున్న 568 ఎకరాలకు యీ స్కీముద్వారా అదనంగా నీరు సప్లయి చేయబడుతుంది. ఈ స్కీము క్రింద మొత్తం 1,225 ఎకరాల భూమి సాగుబడి అవుతుందని అంచనా వేయబడింది

(శ్రీ తెన్నేటి విశ్వనాధం:— ఏమిటీ? మంత్రిగారు చాలా మెల్లగా చదువుతున్నారు. అసలు మంత్రిగారు ఇది చేయదలచుకొన్నారా? లేదా?

మిస్టర్ స్పీకర్ :— వారు చదివినట్లే చేయటంకూడ జరుగుతుంది. (నవ్వు)

RAMAPADASAGAR PROJECT.

807—

*541 Q—*Sri P. V. Ramana (Kondakarla)*:—Will the hon Minister for Irrigation and Power be pleased to state.

(a) whether any investigation was conducted for Ramapadasagar Project when Andhra area was part and parcel of Madras State,

(b) if so, the estimated expenditure of the project;

(c) the estimated extent of the additional land coming under cultivation,

(d) whether it is a fact that the proposal for the said project has been completely abandoned, and

(e) if so, the reasons therefor ?

Sri A C. Subba Reddy —

(a) Yes, Sir

(b) Rs 129 crores.

(c) An additional land of 12 46 lakhs acres of first crop was estimated to be brought into cultivation. Of this first crop land, water was also proposed to be supplied to cultivate second crop in an extent of 5 10 lakhs acres Besides this, water was expected to be supplied to an additional second crop area of 9 90 lakhs acres in the ayacut already existing in the Godavari and Krishna Deltas

(d) Yes, Sir

(e) The reason was that the Ramapadasagar Project would partially submerge the Sabari ayacut and the Sabari project head works. However an alternate proposal for the construction of a dam across the Godavari River at Ippur is under consideration of the Government

(శ్రీ ఎం పిచ్చయ్య (పయకారావుపేట) — ఈ రామపాదసాగర్ ప్రాజెక్టు వస్తుందన్న పేరుతో ఎలమంచిలితాలుకాలోని లోయర్ వరహా ప్రాజెక్టు శాండవ నదిపైన కొన్ని ప్రాజెక్టులు డ్రాప్ చేయటం జరిగింది ఇప్పుడు యీ రామపాదసాగర్ ప్రాజెక్టు రావటంలేదుగాబట్టి, ఆ డ్రాప్ చేయబడిన ప్రాజెక్టులన్నీ మంత్రిగారు తిరిగి పరిశీలన చేయించి, వాటిని నిర్మించటానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — దానినిగుంచి నావద్ద ఇన్‌ఫర్మేషన్ లేదు. దీనికి బదులు ఇప్పుడు దగ్గర ఒక రిజర్వాయరు కట్టాలనే ఉద్దేశ్యము ఉన్నది. దాని క్రింద గౌరవ సభ్యులు చెప్పిన ప్రదేశాలు వస్తాయో రావో తెలియదు. వేరే ప్రశ్న వేస్తే చెబుతాను

(శ్రీ కె. గోవిందరావు — ఈ రామపాదసాగర్ ప్రాజెక్టుగురించి యీ మధ్య మాజీ పి. డబ్ల్యు డి మంత్రిగారు మళ్లీ పరిశీలన చేస్తామనే పద్ధతిలో మాట్లాడారు కాబట్టి దానినిగురించి ఇప్పుడున్న పరిస్థితి ఏమిటి?

(శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి — మాజీ పి. డబ్ల్యు. డి. మంత్రిగారు ఏమి చెప్పారో గాని—ఆ మాదిరి రామపాదసాగర్ అనే ప్రాజెక్టు వచ్చేటట్లు ఎక్కడా అగుపడటంలేదు

(శ్రీ ఎ. రామచంద్రారెడ్డి,— ఈ రామపాదసాగర్ ప్రాజెక్టు కట్టటానికి ఇదివరకు నైజాం ప్రభుత్వం, హైదరాబాద్ ప్రభుత్వంకూడ-చర్యలు తీసుకొన్నది. తెలంగాణా ప్రాంతీయ కమిటీకూడ తృతీయ పంచవర్ష ప్రణాళిక రెండవ సంవత్సరంలో 80 కోట్లు ఖర్చుపెట్టి యీ ప్రాజెక్టు ప్రభుత్వం కట్టాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఆ తీర్మానాన్ని ప్రభుత్వం గమనంలోకి తీసుకొని ఏవైనా చర్యలు తీసుకోబోతుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి —రామపాదసాగర్ ప్రాజెక్టు రాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం.— ఖోస్లా రిపోర్టు అని ఒకటి ఉన్నది. Optimum use of Godavari and Krishna waters అని 1952 లో ఒక report యిచ్చారు. అందులో యిప్పుడు ఉన్నటువంటి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు అయిపోయిన తరువాత third stage లో యివి ఆలోచించ వచ్చునని వ్రాశారు. అటువంటప్పుడు దీనిని complete గా abandon చేశారా?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి:— రామపాదసాగర్ ప్రాజెక్టు కడితే శబరి anicut and head works మునిగిపోతాయి. ఇప్పూరు దగ్గర reservoir, Barrage at polavaram ఈ రెండూ ప్రయత్నంలో ఉన్నాయి. రామపాదసాగర్ మటుకు లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— శబరి ప్రాజెక్టు ఎక్కడ కట్టడానికి నిర్ణయించారు? దీనికి ఏవిధంగా అడ్డంవచ్చినది?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి.—రామపాదసాగర్ ప్రాజెక్టు కడితే శబరి ప్రాజెక్టు anicut మునిగి పోతుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— అది ఎక్కడ ఉన్నది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి — వేరే ప్రశ్న వేయండి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— శబరి ప్రాజెక్టు ఊహలో ఉన్నది. రామపాద సాగర్ ప్రాజెక్టు కట్టినట్లయితే ఊహలో ఉన్న శబరిప్రాజెక్టు మునిగిపోతుంది. జవాబువ్రాశారు. ఆ శబరిప్రాజెక్టు లేదు. రామపాదసాగర్ ప్రాజెక్టు లేదు. కరెక్టే కదా?

(No answer)

శ్రీ వి. సత్యనారాయణ —రామపాదసాగర్ ప్రాజెక్టు మానివేయడానికి కారణం శబరిప్రాజెక్టు మునిగిపోతుంది అంటున్నారు. ఈ ప్రాజెక్టుకు plan చేయడం జరిగింది, ఆమోదించడం జరిగింది. దానికి కొంత డబ్బుకూడ కేటాయించడం జరిగింది. కొంత staff కూడ ఏర్పాటు చేశారు. అక్కడ కాపర్ డామ్ కూడ నిర్మాణం జరిగింది. అప్పుడు లేనటువంటి ఈ అభిప్రాయం శబరి ప్రాజెక్టును ఎగగొట్టడానికి మద్రాసు ప్రభుత్వం వారికో లేక దీని వ్యతిరేకులకో కలిగింది అంటున్నాను. అదివాస్తవమేనా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి — వారు చెప్పినవి నాకు అర్థంకాలేదు అది ఏదైనా చెపితే అదిచూచి చెపుతాను అయితే ఒక శబరిప్రాజెక్టే కాదు యిది పోవడానికి కారణం foundations లో కూడ సందేహంవచ్చినది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం — శబరిప్రాజెక్టును undertake చేస్తారా?

శ్రీ ఎమ్. వళ్ళంరాజు:— శబరి ఊహలో ఉన్నదని విశ్వనాధం గారు అన్నారు. నేను, విశ్వనాధంగారు, ప్రకాశంగారు అది వేసినట్లయితే 99 లక్షలతో అవుతుంది. ఒక వేళ ఎక్కువ అయినట్లయితే 150 లక్షలు అవుతుంది అనుకున్నాము.

ఈలోపల రామపాదసాగర్ ప్రాజెక్టు వచ్చినది. గోవింద కృష్ణయ్యర్ కాబోలును ఆ ఆనకట్ట అదంతా చూసిన తరువాత అక్కడ కట్టేటట్లయితే foundations 200 feet క్రిందికి వెళ్ళినప్పటికి కూడ hard rock రాలేదని గోదావరి అంతర్ముఖంతో తూర్పుకో, పడమరకో వెడుతుందని experts ఒక అభిప్రాయం ఇచ్చారు. అరవలు మనకు ప్రాజెక్టు రాకుండా చేస్తున్నారేమోనని మేము అంతా సందేహించిన కాలం కూడ కలదు రంగనాయకుల నాయుడుగారు కాబోలు Deputy Chief Engineer ఆయనకూడ వారితో ఏకీభవించారు ఆయన ఆంధ్రుడే. అందుచేత అది సాధ్యం కాదేమోనని abandon చేశారు అని, అందుచేత రామపాదసాగర్ ప్రాజెక్టు రావడానికి అవకాశంలేదు అని, ఇప్పూరులో కట్టాలని అనుకున్నాను ఇప్పూరులో కట్టినట్లయితే తెలంగాణాకు ఉపయోగం ఉండదని Hyderabad State లో dispute రావడంవల్ల పోచంపాడు కడితే బాగాఉంటుందేమో ననే అభిప్రాయాలతో ఉండి అప్పటికి ఆప్రాజెక్టు abandon అయినది. అది information. విశ్వనాథం గారికి కూడ చాలమటుకు తెలుసు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఒకప్పుడు శబరినదికి చెన్నూరు దగ్గర ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించుకున్నారు మళ్ళీ రామపాదసాగర్‌కు అడ్డం వస్తుంది కనుక మానివేద్దాము అనుకున్నారు రామపాదసాగర్ ప్రాజెక్టు వచ్చేటప్పటికి శబరివస్తుందని అది వేద్దాముఅన్నారు. రంగనాయకులు గారో ఎవరో అన్నారు అమెరికానుంచి నలుగురు Engineers ను పిలుచుకొనివచ్చారు. వారు foundations ఫరవాలేదు అని చెప్పారు. ఆ విధంగా report కూడ యిచ్చారు. ఆ రిపోర్టును మూలకు నెట్టేశారు. ఇప్పూరు దగ్గర తీసుకురావాలని గోదావరికి పోలవరం దగ్గర barrage కడతామని యిప్పుడు చెప్పినమాట నిజమే. కాని, మొత్తం drop అయింది. ఇది మొదటినుంచి continuation లో ఉన్నటువంటి main projcet ఒకవేళ location. మారినప్పటికి abandon చేశామనే అభిప్రాయంతో ప్రభుత్వం చెప్పడం చాల అన్యాయం అవుతుందేమో ? అది ప్రభుత్వాన్ని ఆలోచించమని చెపుతున్నాను. ఆలోచిస్తారా?

(శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —రామపాదసాగర్ ప్రాజెక్టు abandon చేశారు. దానికి బదులు యిప్పూరు దగ్గర ఒక reservoir పోలవరం దగ్గర barrage 99 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించాలని ప్రయత్నం ఉన్నది.

(శ్రీ మహమ్మద్ తహసీల్ —నేను గత అసెంబ్లీలో "శబరినదిపైన ప్రాజెక్టు కడతారా?-యిదివఱకు ఒకసారి investigation చేశారు 4 కోట్ల రూపాయలతో దానిని నిర్మించవచ్చునని లెక్క కట్టారు. ఎప్పుడు కడతారు" అని ప్రశ్నవేస్తే రామపాదసాగర్ ప్రాజెక్టు కడితే అది మునిగిపోతుంది కాబట్టి ఆస్కీము తీసివేశాము అన్నారు. అందుచేత మంత్రులు మారిన తరువాత వారియొక్క అభిప్రాయాలు కూడ మారే పద్ధతికాకుండా ప్రభుత్వానికి ఒక policy ఉండి ఆ policy ప్రకారమే యిక్కడ Statement ఇస్తే బాగా ఉంటుందేమో పరిశీలన చేస్తారా?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి —పోయినదఫా ఆయన ఉన్నప్పుడు యిచ్చిన Statement నాకు తెలియదు. మంత్రులు మారవచ్చు గాని policy ఏమీ మారలేదు.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం —పోలవరం barrage ఉపాతీతంగా ఉన్నది 99 కోట్లు ఉంటే శబరినే తిరిగి under take చేస్తారా ? Second crop కు మాకు బాగా supply వస్తుంది గోదావరి డెల్టాలో Second crop కు యిప్పుడు నీరు లేదు. $\frac{1}{3}$rd of the delta area second crop లో ఉన్నది 2/3rd area లో second crop లేదు. శబరి, కోటి కాకపోతే 3, 4కోట్ల రూపాయలతో అవుతుంది. అది తొందరగా చేసుకోగలగేందుకు గవర్నమెంటు ఆలోచిస్తుందా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి —3, 4, కోట్లు ఉంటే famine area లో famine లేకుండా చేయడం ముందు గవర్నమెంటు యొక్కబాధ్యత తరువాత ఈస్క్రిమ్ము అన్ని తీసుకోవాలి ముందరపది, వెనకపది అనేవిషయంలో-ప్రస్తుతం అనంతపురం జిల్లాలో famine ఉన్నది. 4 సంవత్సరాల నుంచి faimne తో అవస్థపడుతున్నారు 3, 4 కోట్లతో వాళ్ళకు మొట్ట మొదట famine లేకుండా చేయాలి తరువాత వీలుఉంటే second crop ఒక పూటతినే వారికి రెండో పూట భోజనం పెట్టండి అని అడుగుతున్నారు విశ్వనాధంగారు.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం.—చాల యిబ్బందిగా మాట్లాడారు. గోదావరి జిల్లాలో పండినట్లయితే గోదావరి వారే అంతాతింటూ ఉండరు. Famine area ఎక్కడ ఉన్నదో అక్కడికి వెంటనే చవగ్గా తొందరగా పంపించడానికి అవకాశం వస్తుందని చెప్పినటువంటిది. ఇక్కడ రెండు మారులుతింటూ అనంతపురంలో అసలేలేదు అని చెప్పిన మాట వాస్తవానికి చాల వ్యతిరేకంగా ఉన్నది. ఎక్కడైతే కరువుపాంతం ఉన్నదో అక్కడ వాళ్ళకు పంపించడం కోసమే Second crop వెంటనే కావాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి.—అసలు కొనేదానికి డబ్బు కావాలికదా ! ఊరికే యిచ్చే పని అయితే మాకేమీ ఆక్షేపణలేదు. ఇటువంటివి 4 స్క్రిములు గోదావరి మీద వేసి వెంటనే three crops వేయడానికి వీలుగా ఉండేటట్లు చేయవచ్చు, ఎటుతిరిగి ఎక్కడచేయవలెననేదే ఆలోచించవలసిన విషయం. తప్పకుండా పరిశీలన చేసి యిదికూడ వచ్చేటట్లు చేయవలె వెంటనే రమ్మంటే రావడానికి వీలులేదేమో పరిశీలన చేస్తాము.

(శ్రీ బి శ్రీరామమూర్తి.—పోలవరం దగ్గర barrage కట్టేటట్లయితే leftmain canal ద్వారా విశాఖపట్టణం port వరకు నీరు పోతుంది అని ఉన్నది. దీనివల్ల 8% return ఉంటుందని, existing ayacut backward areas లో stabilise కాకుండా అదనపు ఆయకట్టు ఉంటుందని ఉన్నది. కాబట్టి త్వరలో ఆ భాగం అయినా పూర్తిచేయడానికి నిర్ణయం తీసుకుంటారా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి.-వీలు ఉన్నంతవరకు త్వరగా చేయాలనే మా అభిప్రాయం. ధనాభావం వల్ల వెనకబడుతూ ఉంటాయి, ముందుకు వస్తూఉంటాయి—

అంతే తప్ప యివన్నీచేస్తే తప్పకుండా రాష్ట్రం ముందుకు పోతుందనే ఉద్దేశ్యంతో ఉన్నాము.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఆయన మనస్సు మార్చేలా కనబడలేదు. భూములు సిద్ధంగా ఉన్నాయి. కాలువలు తొందరగా సిద్ధంచేసి second crop వేసినట్లయితే scarcity area కు beneficial అవుతుందేమో ? అందుచేత ఆ policy పునరాలోచన చేస్తారా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఆలోచన చేయడానికి ఏమీ ఆక్షేపణలేదు. తప్పకుండా ఆలోచన చేస్తాము. వెనుకబడిన ప్రాంతాలలో, ఋణ ప్రాంతాలలో, Second crop లో పండించే ధాన్యాన్ని కొనే శక్తి వారికి ఉండేటట్లు చేయడం కూడ ధర్మం.

REPAIRS OF TANKS IN KHAMMAM DIST.

808—

*766 Q —*Sri J. Vengalarao*·—Will the hon. Minister for Irrigation and Power be pleased to state ·

(*a*) whether the estimates for the repair of the tanks in Khammam district namely (i) Bayyavaram Pedda Cheruvu· (ii) Thummala Cheruvu, Nellipaka, and (iii) Peranlal Cheruvu, Kondayagudem, are pending with the Government since a long time, and

(*b*) if so, the reasons thereof ?

Sri A C Subba Reddy·—(*a*) The estimate for Bayyavaram lake is under consideration. Estimates for the other two tasks have not yet been received.

(*b*) In regard to item (1) the availability of funds is being examined. The estimates for the remaining two are under finalisation with the subordinate officers

(శ్రీ జే వెంగళరావు —ఈ బయ్యవరం చెరువు, మిగతా రెండు చెరువులు కూడా గత అయిదు సంవత్సరాలుగా scrutiny లోను, considerationలోను వున్నాయి. ఈ సంవత్సరమే మొదటి item మొదలుపెడతారా లేక మరొక సంవత్సరం పడుతుందా ?

(శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —బయ్యవరం చెరువుకు సంబంధించి రు. 5,75,100లకు ఎస్టిమేంటు తయారైంది. తప్పకుండా వెంటనే చేయడానికి ప్రయత్నిస్తాం.

PADIRI-PANNUR ELECTRICITY EXTENSION SCHEME

809—

*1092 Q.—*Sri D Gopalraju (Nagari)*.—Will the hon. Minister for Irrigation and Power be pleased state:

(*a*) Whether Andhra Electricity Board has sanctioned Padiri-Pannur Electricity extension scheme in Satyavedu taluk, Chittoor district;

(*b*) if so, whether the scheme will be executed during the current year; and

(*c*) if not, the reasons thereof?

Sri A.C Subba Reddy:—(*a*) The matter relates to Andhra Pradesh State Electricity Board It has been reported that the scheme for supply of Power to Padiri, Pannur etc, villages, was sanctioned by the Board

(*b*) No, sir,

(*c*) Paucity of funds.

PURCHASE OF OIL-FIRED GAS TURBINES

810—

*1290 *Q.—Sarvasri K Rajamallu (Chinnur), G C. Kondaiah (Nellore) J T Fernandez (Nominated) and A Venkateswararao*:—Will the hon. Minister for Irrigation & Power be pleased to state :

(*a*) whether the Government of Andhra Pradesh approached the Central Government for foreign exchange in order to purchase oil fired gas turbines of 25,000 mega watts each for help in tiding over the acute power shortage in the State;

(*b*) If so, the amount of foreign exchange that is required,

(*c*) the amount of foreign exchange sanctioned by the Central Government for the purchase of four units, and

(*d*) whether the Government of Andhra Pradesh have taken any decision to purchase two units (of oil fired gasturbines) with a generating capacity of 11,000 K.W from the International General Electric Company, U S A ?

Sri A C Subba Reddy.—

(*a*) The Government of India were requested for allotment of four 25 M W. sets. In case this was not possible, they were requested to allot atleast two sets of 15 M.W. each.

(*b*) The foreign exchange component in the cost of two 15 M.W. sets is Rs. 163 lakhs.

(*c*) It is understood that the Government of India are likely to sanction foreign exchange for the purchase of only two 10/11.5 M W. gas turbo alternators. The foreign exchange component is not yet known.

(*d*) It is understood that the Government of India have called for tenders from suppliers in U.S A. for 10/11 5 M.W. sets. Based on the tenders received, Government of India will select the supplier

(శ్రీ పావిలాల గోపాలకృష్ణయ్య:—ఈ పెండర్సును పరిశీలించడానికి మంత్రిగారు వెడతారా, వెడితే ఎప్పుడు వెడతారు?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—లేదండి,

FIRST PHASE OF THE NAGARJUNASAGAR PROJECT

811—

*1641 *Q.—Sri M Ramgopal Reddy (Maidaram)* —Will the hon. Minister for Irrigation and Power be pleased to state

(*a*) the time schedule for the completion of the first-phase of the Nagarjunasagar project , and

(*b*) whether the second phase of the project would be taken up immediately after the completion of the first phase ?

Sri A C Subba Reddy —

(*a*) The first phase of Nagarjunasagar Project is expected to be completed in all respects by 1970-71.

(*b*) The State Government desire to take up the second phase immediately after the completion of the first phase of the project now under execution

(శ్రీ) వావిలాలగోపాల కృష్ణయ్య.—రెండవ టన్నెల్ కూడా వెంటనే ప్రారంభిస్తే మనకు మంచిదని లేక పోతే నష్టం అవుతుందని అంటున్నారు. ఆ విధంగా చేస్తారా ?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి :—రెండవ టన్నెల్ విషయం కంట్రోలు బోర్డు యొక్క చర్చలలోవుంది. దానిని ప్రారంభించాలనే ఉద్దేశం. ప్రారంభిస్తామనే అనుకుంటున్నాం.

(శ్రీ) ఎం. రామగోపాల్ రెడ్డి.—మొదటిదశ యొక్క estimated cost ఎంత ?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి —ఇంచుమించు 187 కోట్ల రూపాయలు.

(శ్రీ) ఎ. రామగోపాల్ రెడ్డి.—Actual cost ఎంత ?

(శ్రీ) ఎ. సి సుబ్బారెడ్డి —91 12 కోట్లు.

(శ్రీ) జె. వెంగళరావు —లెఫ్ట్ బాంక్ కెనాల్ మొత్తం ఒకేదశలో పూర్తి అవుతుందనుకుంటున్నారు. నిజమేనా ?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి:—నిజంకాదు.

(శ్రీ) బి. (శ్రీ)రామమూర్తి.—National Project క్రింద దీనిని కేంద్రం తీసుకోవాలని మన ప్రభుత్వం కోరినట్లుగా పత్రికలలో వచ్చినవార్త నిజమేనా ? అయితే అది ఏస్థాయిలో వుంది ?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి — అది ఆలోచనలో వుంది. ప్రయత్నం చేస్తున్నాం.

(శ్రీ) కె. యల్. నరసిహారావు.— Actual cost గున్ను, estimated cost కున్ను. 45 కోట్లు లేడా కనబడుతున్నది. ఇంత మొత్తం పెరగడానికి గల కారణం ఏమిటి?

(శ్రీ) ఎ. సి సుబ్బారెడ్డి —చాలా కారణాలున్నాయి. చెబితే ఆకార ణాలు అంతగా మీకు నచ్చవు; సిమెంటుధర పెరిగింది, ఇనుముధర పెరిగింది, అన్నిధరలు పెరిగాయి కంట్రాక్టర్సు యొక్క ధరకూడా పెరిగింది ఇవిగాక- అసలు కారణం చెప్పడానికి వీల్లేదు. దానిని గౌరవ సభ్యులు అడగక పోతేనే మంచిదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —రెండవదశ అనేది లేకుండా యిప్పుడే లైనింగ్ అంతా చేసేస్తే బాగుంటుందనుకుంటాను. నీళ్ళవదిలిన తరువాత లైనింగ్ వేయడం చాలా కష్టమవుతుంది ఆవిధంగా చేయడానికి చూస్తారా?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి.—రిసైడ్డు ఎస్టిమేషన్‌లో అదికూడా వుంది. అందుకే అడగవద్దని చెప్పాను.

(శ్రీ) ఎం. రామగోపాల్ రెడ్డి — ఈ Cost యింతగా పెరిగిపోవడానికి అసమర్థతకూడా ఒక కారణం అనుకోమంటారా?

(శ్రీ) ఎ. సి. సుబ్బారెడ్డి.—నేను ఒప్పుకోలేను. మన ఇంజనీర్సు మన రాష్ట్రంలోనే గాక దేశమంతటిలో గొప్ప ఇంజనీర్సు. అందుచేత ఆ కారణాన్ని నేను ఒప్పుకోలేను.

Karamchedu Road

812—

*359 (A)—*Q Sri J L.N Chowdary (Chirala)* Will the hon Minister for Buildings and Highways be pleased to state

(*a*) whether the Government are aware of the fact that the C N G. Road from 6th mile to 10th mile in Karamchedu area of Bapatla taluk, Guntur district is awfully damaged every year by floods causing much inconvenience to the traffic and transport ; and

(*b*) if so, the action that the Government contemplate to prevent this damage to the road?

The Minister for Buildings and Highways (Sri Mir Ahmed Ali Khan) —

(*a*) Yes, Sir

(*b*) After a detailed study of the site conditions, it has been found possible to take up protective works in stages. An allotment of amount has been made by the Chief Engineer from the maintenance grant. It is possible to take up the work this year itself. In a few months the road is expected to be improved considerably.

NEW RAILWAY LINES

813—

*1328 *Q —Sarvasri B Dharma Bhiksham (Nalgonda), M Ramgopal Reddy, G C Kondaiah* —Will the hon. Minister for Buildings and Highways be pleased to state

(*a*) whether the recommendations made by the Government for laying of new railway lines in our State during the Third Five-Year Plan period will be placed on the Table of the House,

(*b*) the extent to which the said recommendations have been accepted by the Central Government; and

(*c*) the measures being taken by the State Government in view of the refusal of the Central Government to lay new railway lines connecting industrial and commercial centres like Vizag, Kothagudem collieries and Nagarjunasagar during the Second Five-Year plan period?

Sri Mir Ahmed Ali Khan –

(*a*) The answer to this clause is placed on the Table of the House

(*b*) Nil, Sir

(*c*) The State Government are vigorously pursuing the matter with the Government of India

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

Answer to Clause (a) *of L A Q (Starred) No* 1328, *regarding laying of new Railway lines in Andhra Praddsh State during IIIrd Plan*

The Andhra Pradesh state Government have requested the Government of India to include the following Railway lines in the IIIrd Five Year Plan relating to Railways

(1) A broad gauge line from Ongole to Hyderabad (*via.*) Nāgarjunasagar to be later extended by a broad gauge line to Sirpur Kagaznagar in the Adilabad district

(2) A metre gauge line from Raichur to Kothagudem (*via*) Sriramnagar, Nalgonda and Khammam with branch line to Macherla

(3) Broad gauge line from Kothagudem to Visakhapatnam (*via*) Bhadrachalam with a link also between Bhadrachalam to Bailadilla in Bastar district, Madhya Pradesh.

(4) Broad gauge line from Ramagundam to Nizamabad

(5) (*a*) Broad gauge line from Nellore to Mydukur.

(*b*) Broad gauge line from Nandyal to Katpadi (*via.*) Mydukur, Cuddapah, Pileru and Pakala.

(6) Diversion of Madras-Howrah line, *via* , Kakinada.

2 It was pointed out to the Government of India that all the above proposed new lines will qualify for inclusion in the IIIrd Plan, as all of them satisfied in full, the following principles

(1) A new project must further the industrial development of the area concerned.

(2) The project must be justifiable on financial grounds. The Railways expect a minimum return of 5% on the investment made

(3) Projects benefitting more than one State will qualify preferential treatment.

(4) State Government's recommendations will be taken into account while considering the overall plan for the development of Railway lines during the Third Five Year Plan

Special stress has, however, been laid on the following two lines in View of their importance and as it was clear that the Government of India may not agree to include as many lines

(1) A broad gauge line from Ongole to Hyderabad (*via.*) Nagarjunasagar to be later extended by a broad gauge lines to Sirpur Kagaznagar in Adilabad district.

"A" (2) A broad gauge line from Kothagudem to Visakhapatnam Viz., Bhadrachalam, with a link also between Bhadrachalam and Bailadilla (in Bastar district Madhya Pradesh)

3. The Government of India have also been requested to electrify the following existing Railway lines in Andhra Pradesh.

(1) Vijayawada-Waltair Section (Broad Gauge)

(2) Hyderabad-Warangal Section (Broad Gauge, Central Railway)

(3) Hyderabad-Kurnool Section (Metre Gauge) Central Railway).

4 But the Government of India did not comply with the requests giving one reason or other, *viz.*, that the proposed new lines will have a length of 700 miles that they will involve heavy bridging on across the rivers like Krishna and Godavari and that the limited funds available could not permit the execution of such a huge programme. They also rejected the request for electrifying the Hyderabad-Warangal Section on the ground that it will not be operational advantage. The State Government conveyed their disappointment at the decision of the Union Government, and also stated that the reasons given for negativing the request were not convincing. They, therefore pleaded with the Government of India again, to include, in the IIIrd Plan at least one of the two Railway lines referred to at "A" above, and also to electrify the Vijayawada-Waltair line, if it was not operationally advantageous to electrify the Hyderabad-Warangal Section In September, 1961, as there was an indication of the Government of

India agreeing to include one new Railway line proposed by the State Government if additional funds were allotted by the Planning Commission, the line from Nandyal to Kadpadi *Via* Mydukur Cuddapah was mentioned, in view of its less costly nature and as it involved no heavy bridging But, the then Union Minister for Railways, replied in September, 1961 that there was little prospect of any allocation of additional funds for Railway lines during the Third Plan and that consideration of the new lines proposed by the Andhra Pradesh State Government should have to wait for better times Still, the matter was taken up with the former Union Minister for Railways when he visited the State Capital in October, 1961 Though the Union Minister assured sympathetic consideration, nothing substantial has been heard so far from the Government of India As the Andhra Pradesh State, inspite of its large size and central location, is lacking in sufficient Railway communication facilities, and as the State Government have decided to move the Government of India again in the matter of new Railway lines, as well as electrifying any of the existing Railway lines in the State, they are pursuing action accordingly, with a view to get the concurrence of the Government of India to the proposals

(శ్రీ బి ధర్మభిక్షం —ఇవన్నీ హైదరాబాద్ రాష్ట్రం వుండగా పంపిన ప్రశ్నలు, యిప్పుడు వస్తున్నాయి. ఇవి తెలంగాణా ప్రాంతంలో ప్రధానమైన లైన్సు కేంద్రం నిరాకరిస్తున్నట్లుగా తెలుస్తున్నది ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందా ?

Sri Mir Ahmed Ali Khan:—The matter rests with the Government of India, We are pursuing vigorously to take at least some of the railways, proposed by the State Government but till now nothing tangible has come out

ఎకరానికి 5, 6 బస్తాలకంటే ఎక్కువగా రాలకపోతే అటువంటి భూములపై ఇంతపెద్ద భారాన్ని మోపడం చాలాఅన్యాయము. Water sources classification సరిగాజరుగలేదు సెలక్టు కమిటీ స్టేజిలో మూడునెలలుకూడ సీరుఉండదని చెరువులను మొదటిరకం వర్గీకరణక్రింద పెర్పడం జరిగింది. అధికార్ల దగ్గర నుంచి వచ్చిన సమాచారంతో చేర్చారేగాని, అంటురోడ్డున్న న్యాయాన్యాయాలను పరిశీలించడం జరుగలేదు. 5 నేల చెరువులను మూడుజిల్లాలలో 3 నెలల 5 నెలల source లో చూపించారు. అందులో ఒక్క నెలకూడ నీరుఉండదు. విజయనగరం ఎస్టేటుతో, 2 రూపాయలనుంచి 6/- రూపాయలవరకు పన్నులు ఉంటే, ఇప్పుడు రెండు రూపాయలు చెల్లించుకొనేవారు. ఇప్పుడన్నగా 9/- రూపాయలు చెల్లించుకోవలసి ఉంటుంది. అంటే 450% పెంచడం జరిగింది 20 ఎకరాలలోపువారికి కొద్దిగా కన్సెషన్ యిచ్చారు. వారికి 6/-, 12/- రూపాయల వర్గీకరణ తెచ్చారు. Rain-fed tanks కు స్పష్టమైన నిర్వచనం యిచ్చుట జరుగలేదు ఇటువంటి చెర్వులు విశాఖపట్టణంలో దాదాపు రెండువేలు ఉన్నవి. అసలు అసెస్‌మెంటే సరిగాజరుగలేదు. వీటిని సరిచేయడం చాలా అవసరం. చోడవరంలో 888 చెరువులు ఉన్నాయి. చాలాభాగం rain-fed tanks ఆచెరువులు వర్షంనీటితో అసలునిండవు వాగు, గడ్డలక్రిందకూడ కొన్నిభూములు ఉన్నవి. వాటికి సరియైన నిర్వచనం యివ్వడం అవసరం. చోడవరం తాలూకాలో ఉన్న సుమారు 200 చెరువులు 9/-, 15/- రూపాయల క్రిందకు వచ్చేప్రమాదం ఉన్నది. Concession 20 ఎకరాలు అనేదానికంటే అధమపక్షం 50 ఎకరాలు అన్నట్లుఅయితే బాగుంటుంది. అలాచేయకపోతే చాలా అన్యాయం జరుగుతుంది. ఈనాంభూములపై సర్వే సెటిల్‌మెంటువారికి వివిధమైన అధికారంలేనందున పాతరేట్లే ఉండిపోయినవి.అవి చాల పెచ్చురేట్లు. వాటిపైకూడ యిప్పుడు అదనంగా చెల్లించుకోవలసి ఉంటుంది, ఇది చాల అన్యాయం. సర్వే సెటిల్‌మెంటు రిజిష్టరు ఒకచోట 4 ఎకరాలు అని ఉంటే, అదే ఈనాం B పుస్తకంలో 10 ఎకరాలని ఉంటే, ఆపదిఎకరాలమీద పన్నులు వేస్తున్నారు. ఇది మరీఘోరం. మునగపాడు గ్రామంలో, ఈనాంభూములు అయినందున ఇప్పటికే 2 వేల రూపాయలు అదనంగా చెల్లిస్తున్నారు. ఈ అదనపు శిస్తువల్ల యింకో రెండువేల రూపాయలు, అదనంగా చెల్లించుకోవలసి ఉంటుంది. ఇటువంటి పొరపాట్లను సరిదిద్దడం అవసరం. సరిదిద్దుతామని మంత్రిగారు అంటున్నారు. ఎప్పుడుచేస్తారు పోనీ ఎప్పుడు సరిదిద్దినా retrospective గా ఆ సరిదిద్దిన దానిని వర్తింపజేస్తారా? లేనట్లయితే రైతులు చాల బాధపడుతారు. దీనివిషయమై మంత్రిగారు తగుచర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ) ఉప్పల మల్యాద్రి (సూర్యాపేట):— అధ్యక్షా, ఈ 4 వ క్లాజులో sub clauses (2) (3) లలో యిచ్చిన నిర్వచనం ప్రకారంగా మా తాలూకావరకు work out చేస్తే (మా జిల్లాలలో ఉన్నప్పటికి) యీ రెండవ category, క్రిందకు దాదాపు 6673 ఎకరాలు వస్తున్నాయి. ఇదే లెక్కల ప్రకారం యిదివరకు దాదాపు 5 రూపాయల నుండి 10 వరకు (ఎక్కువలో ఎక్కువ) శిస్తు వుండె శి నుంచి 5 నెలల వరకు నీరు పారే భూములపై యీ బిల్లు ప్రకారం

2nd category లో చేర్చబడడంవల్ల రు 20 లు వరకు యీ శిస్తు పెరిగిపోయింది. ఆ ప్రకారంగా 8 నెలలు నీటి వసతులుగల భూములు 8753 ఎకరాలు వుంది. వాటిపై శిస్తు యిప్పుడు 7 రూపాయలు మొదలుకొని 10 రూపాయలవరకు వున్నది వాటినికూడా 2nd category లో చేర్చడంవల్ల ఎకరాకు 20 రూపాయల వరకు తప్పనిసరిగా శిస్తు చెల్లించవలసి వస్తుంది. అంటే నూటికి నూరుపాళ్లు కాకుండా 120 % దాకా పెరిగేటటువంటి అవకాశం వుంది అదే విధంగా 5 నెలలనుంచి 8 నెలలవరకు నీటివసతిగల భూమి 8412 ఎకరాలు. వాటిపైకూడా ఎక్కువ శిస్తు వేస్తున్నారు వాటిపై యిప్పుడు రు. 7 50 నుంచి రు. 9 50 వరకు శిస్తు వుంది. ఈ బిల్లు ప్రకారము అవికూడా 2nd category లోకి వస్తాయి. మూడునెలల నుంచి ఐదు నెలలవరకు పారే చెరువులు వున్నాయి వాటిక్రింద 6097 ఎకరాలు ఆయకట్టు వున్నది వాటిపైకూడా automatic గా 8 రూపాయలనుంచి 20 రూ. ల వరకు చెల్లించుకోవలసి వుంటుంది. అట్లాగే 3 నెలల కంటె తక్కువ గల చెరువులు 360 వుంటే వాటిక్రింద ఆయకట్టు 2028 ఎకరాలు వున్నది వాటిల్లోకూడా 20 ఎకరాలకు తక్కువగా భూములకు నీరు సప్లైచేసేవి 60 చెరువులు వున్నాయి. ఆ 60 చెరువులు మినహాయిస్తే మిగతా 300 చెరువులు 2nd category లోకి automatic గా పోతాయి. ఆ మిగతా చెరువులక్రింద కూడా ఏ పరిస్థితులలోనూ 35 ఎకరాలకంటె ఎక్కువ పండదు. ఉదహరణకు నేను ఒకటి లేక రెండు గ్రామాల విషయం చెబుతాను శిరికొండ గ్రామములోని యీదలకుంటలోను 30 ఎకరాలు సేద్యం అవుతుంది. ఆ చెరువుకు బాగా వర్షం పడి full గా నీరు లభిస్తే 8 రోజులు మాత్రం నీరు వుండి 9 వ రోజులేకుండా ఎండి పోతుంది ఆ విధంగానే వేదులకుంట గ్రామ చెరువుకూడా బాగా వర్షం పడి వరద వస్తే చెరువు నిండుతుంది ఆ చెరువు క్రింద భూములుకూడా 3 సార్లు నిండితేనే ఒక కారు (పంట) పండుతుంది. లేకపోతె పండదు. ఒక్కొక్క ఎకరానికి నీరు సప్లై చెయ్యాలంటె మోట తోలవలసివస్తుంది. ఆ మోట క్రింద 15 రోజులకు మాత్రం నీరు వస్తుంది. ఇన్ని యిబ్బందులున్నప్పటికి వాటిపైకూడా రూ. 20 ల వరకు పెరుగుతుంది. ప్రస్తుతం వాటిపై 5 రూ లు మాత్రం వుంది. ప్రస్తుతపు బిల్లు ప్రకారం 660 ఎకరాల మీద మాత్రం రు 2 ల వరకు తగ్గుతుంది 3 వ కేటగిరిలో చేరడంవల్ల మిగతా 6700 ఎకరాలపై పెరుగుతుంది. యీ second category లో పెట్టవలసి వచ్చినప్పుడు కనీసం 20 ఎకరాలు లోపు సేద్యం అయ్యేవాటిని మినహాయిస్తున్నామని చెప్పారు. అది సరిఅయిన పద్ధతికాదు. ఈ 360 నీటి వనర్లును మినహాయించడానికి వీలుగా కనీసం '50 ఎకరాలు' అని సవరిస్తే మంచిగా వుంటుందేమో నా అభిప్రాయం. అదే విధంగా నల్లగొండ తాలూకాలో 700 నీటి వనర్లు చూపించారు. ఆ 700 నీటివనర్లులో 400 కుంటల క్రింద 5 ఎకరాలు మాత్రము వుంది. మిగతా కుంటల క్రింద 5 ఎకరములకు లోపు మాత్రం సేద్యం పొతున్నది. వాటిపై యిప్పుడు రూ 3 ల నుంచి రూ. 5 ల వరకు శిస్తు వుంది. కాని వాటిపై యిప్పుడు 6 నుంచి 12 రూపాయల వరకు పెంచినారు. అంటె 100 % కంటె ఎక్కువగానే వేశారన్నమాట. అంతే కాకుండా ఈ బిల్లులో వున్న నిర్వచనం ప్రకారము అది 3 వంతులకు పెరిగే

ప్రమాదం వున్నది అందుచేత ఆ చెరువుల క్రింద వున్న భూములపై పూర్వం లాగానే రు 8 లనుంచి రు 5 లు శిస్తు యిధాతధంగా వుంచాలని కోరుతున్నాను. అదే విధంగా మూసి ప్రాజెక్టు వుంది. ఇప్పటిదాకా అందులో వున్న నీరు పంటకు చాలదని అక్కడి రైతులు మొత్తుకొంటున్నారు. దానిపైకూడ ఎక్కువ శిస్తు విధించబోతున్నారు. అందుల్ల అక్కడి రైతులు ఎంత ఆందోళన చెందుతారో చెప్పనవసరంలేదు ఇవన్నీ చూడగా కాస్త్రీయమైన దృక్పథంతో యీ బిల్లును తయారు చేసినట్లుగా కనుపించలేదు. అందుచేత ప్రభుత్వం యీ బిల్లును పునఃపరిశీలించి యీ చెరువులు లేక కుంటల క్రింద వున్న భూములపై రు. 5 ల కంటే ఎక్కువ శిస్తు పడకుండా చేయాలని కోరుతున్నాను.

* శ్రీ కె యల్. నరసింహారావు (ఎల్లందు):—అధ్యక్షా, Sub clauses 2 and 3 యిప్పుడు చర్చ నీయాంశాలుగా మారి ముందర వున్నాయి Sub clause No. (1) లో చేర్చబడినవి ఆ తదుపరి Sub clause No (3) క్రిందకు దానిని కలిపి యీ Sub clause No (2) లో ప్రాయబడినవి అందులో రు. 9 లు నుంచి రు. 15 లు వరకు, double crop అయితే single crop అయితే 13.50 నుంచి రు 22.50 వరకు శిస్తు వుంటుంది తెలంగాణాలో యీ శిస్తులు 100% పెరగలేదని మంత్రిగారు అంటున్నారు. ఇదివరకే ఈ ప్రాంతంలలో శిస్తులు ఎక్కువగా వున్నాయన్న సంగతి వారు కాదు అన్నప్పటికినీ, యిప్పుడు cent-percent పెరిగిందని వారు అంగీకరించక పోయినా మనకు లెక్కలు వల్ల తెలుస్తుంది. ఇదివరకే ఎక్కువ శిస్తు వున్నది కాబట్టి యిప్పుడు పెంచినమేరకు cent-percent పెరగదని చెప్పుతున్నారు. మనం అనంతరామన్ కమిటీని ఒక దానిని వేశాము. వారిని యీ శిస్తు విషయాలలో expert గా నిర్ణయించి మనం ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న భూమి శిస్తు విధానాన్ని మార్చడానికి సూచనలు చేయవలసిందని కోరివున్నాము. వారు అదే విధంగా అన్ని ప్రాంతాలు తిరిగి చాలకాలం పరిశీలనలు జరిపినమీదట కొన్ని సూచనలు చేశారు మన రైతులు చేసే వ్యవసాయ విధానం ఎట్లా వుంది, వ్యవసాయానికి అయ్యే ఖర్చులు ఏవిధంగా వున్నాయి? పంట రాబడి ఎంత? Net-income ఎంతవస్తుంది అన్న విషయాలను కూడా study చేసి వారు కొన్ని అభిప్రాయాలను వెలిబుచ్చారు. అయితే ఆ కమిటీ రిపోర్టు విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు అవి recommendatory అనియో లేక suggestive అనియో అందుచేత దానిని తు చ. తప్పకుండ అమలు జరుపవలసిన అవసరం లేదనియు చెప్పుతారు ఆ రిపోర్టును into to తీసుకోమ్మని మేముకూడా కోరలేదు. వారు కొన్ని expert opinions యిచ్చినప్పుడు వాటిని ప్రభుత్వం ఎందుకు నిరాకరిస్తున్నదో కారణాలను చెప్పవలసివున్నది ఆ కమిటీ చాలా శ్రద్ధతో పనిచేసి రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించింది. తగుకారణాలు చూపించ కుండా ఆ రిపోర్టును బుట్ట దాఖలు చేయడం మొదలు పెట్టితే యీ సారి అటువంటి కమిటీలు వేస్తే ఆ కమిటీలోని సభ్యులు ఎంతో నిరుత్సాహ పడతారు. 20 ఎకరాలు అంతకన్న లోపు గలిగిన (sources) వాటిని Third Category లో చేర్చి, single crop area కు రు. 6 ల నుండి రు. 12 ల వరకు double crop

area రు 9 ల నుండి రు. 18 ల వరకు చేస్తున్నాము దీనిలో ఇంకొక కిటుకు పెట్టారు select committee stage లో ఇతరత్ర కూడా, మంత్రిగారు notified tanks అనేవి ఆంధ్రలో ఇదివరకే ఉన్నాయన్నారు ఇదివరకు ఎనిమిది మాసాలు, అంతకంటె ఎక్కువ కాలము నీటిపారుదల వుండేవాటిని notify చేసే అధికారం Collector కు ఇచ్చారు. Collector గారేమో Local Engineer వద్దనుండి information తెప్పించుకొని ఆవిధంగా declare చేయడం జరిగింది. దీనికి ఒక scientific approach గాని, సిద్ధాంతం గాని ఉన్నట్లు ఎక్కడ కన్పించడం లేదు ఆ Engineer ఏమో, అక్కడి పర్షపాతాన్ని బట్టి పటేల్ పట్వారి ఇచ్చిన సలహా ననుసరించి Collector కు సలహా ఇవ్వడం, ఆయనేమో దానిమీద ముద్ర వేయడం జరిగింది. ఇప్పుడు sub-clause 3 క్రిందికి వచ్చే 20 ఎకరాల చెరువులను decide చేసే అధికారం Collector కు ఇవ్వడం జరిగింది. ఈ 20 ఎకరాల చెరువులను, కుంటలను మీరు మినహాయించాలనుకున్నప్పుడు Collector declare చేయాలని దీనిలో పెట్టవలసిన అవసరం లేదు ఈ రోజు స్పష్టంగా మినహాయించే అవకాశం వుంది దీనిలో "Ramified tanks notified by the Collector in the District Gazette having registered ayacut or settled ayacut of 0 acres" అన్నారు అంటే ఎప్పటికప్పుడు Collector declare చేసినవి మాత్రమే దీనిక్రిందికి వస్తాయి కాని collector declare చేయకపోయి తే automatic గా second category లో వుంటాయని అనుకోపలసివస్తుంది. అనంతరామన్ గారు అరు రకాల sources ను నాలుగు రకాల భూమిని చూపెట్టాము ఇప్పుడు second category లో third category లో చేర్చిన భూములు, అనంతరామన్ కమిటీ నిర్ణయించిన 4వ, 5వ, 6వ categories క్రిందికి వస్తాయి 200 ఎకరాలకు పైగా ఆయకట్టు వుండి ఆరు నెలలు నీరు సప్లయి వున్న భూములను వారు 4వ రకము అన్నారు దానికి వారు నిర్ణయించిన రేట్లు రు 7-50 ల నుండి రు. 4-0 ల వరకు single crop కు వారు maximum రు 7-50 న. పై లు పెడితే, మనం single crop కు minimum రు 9-0 లు పెట్టడం జరిగింది. మనము second category లో చేర్చిన భూములకు రు 7-50 ల నుండి రు. 3 ల వరకు కూడా నిర్ణయం చేయడానికి కొన్ని సహేతుకమైన కారణాలను వారు చూపించారు కాని ఆ కారణాలను ఈ నాడు వదిలిపెట్టడం జరిగింది. 100 కి 100 పాళ్లు పన్ను పెంచాలనే నిర్ణయం ఒక సమస్యగా పరిణమిస్తున్నది. ఇదివరకే వెనుకబడిన వ్యవసాయం వుండి గిట్టుబాటు లేక బాధపడుతున్న రైతుమీద మరింతభారం మోపుతున్నారు. Sub-clause 2 ప్రకారం భద్రాచలంతాలూకాలో దాదాపు 4 రెట్లు 5 రెట్లు పన్ను పెరిగే ప్రమాదం వుందని మనవిచేస్తున్నాను. అక్కడ ఇప్పుడు ఎకరాకు రు. 3 లు, రు 2-50 లు ఇస్తున్నారు. దానికి కారణం అది agency area కొండజాతులవారు, ఇతర backward class జనం వ్యవసాయం చేస్తే, ఎకరాకు 6 బస్తాలకంటే ఎక్కువ రాలుబడిలేదు. అడవి ప్రాంతం కాబట్టి అడివి పందులు పైరులన్నింటిని నాశనం చేస్తాయి ఈ పరిస్థితులన్నిట్నీ ఈ ప్రాంతానికి తక్కువ శిస్తు నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు ఆ పరిస్థితులను గుర్తించి కూడా 100 కి 100 పాళ్లు పన్ను పెంచడం జరుగుతున్నది. ఇదివరకు

తక్కువ ఉన్నదని ఇప్పుడు 300%, 400% పెంచడానికి పూనుకోవడం ఏమాత్రం న్యాయము కాదని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో 20 ఎకరాలకు లోపు కుంటలు ఎక్కువ అవి ఒక పంటకు కూడా సరిపోయే నీరు సప్లయి చేయవనేది స్పష్టము. వాటిని యిప్పుడు మినహాయిస్తున్నామని, రైతులకు ఏదో మేలు చేస్తున్నట్లు ప్రభుత్వము చెబుతున్నది. కాని వాటిమీద ఇదివరకే అత్యధిక పన్ను వుండి, సరైన పంటలేక రైతులు చాలా కష్టపడుతున్నారు. పంటలు పండకపోతే శిస్తు మాఫీ చేస్తాం అంటున్నారు. ఎకరాకు 80 సేర్లు పండితే మాఫీ లేదనే rules పెట్టి ఇదివరకే భాధపడుతున్న రైతాంగముపై అదనపు శిస్తు భారం మోపడం న్యాయంకాదు sub-clause కిని ఇతర dry వాటితో సమానం చేయాలని, sub-clause రెండులో పెంచబడిన దానిని తగ్గించాలనే మా Amendments ను మంత్రి గారు అంగీకరించడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

* తెన్నేటి విశ్వనాధం —అధ్యక్షా, ఈ clau e విషయములో ఇదివరకు చెప్పిన కొన్ని సంగతులను చెప్పక తప్పదు. మేము ఒక ధోరణిలో చెబితే మంత్రిగారు మరో ధోరణిలో చెప్పడం తటస్థించింది కాబట్టి తిరిగి చెప్పవలసి వస్తుంది under tax lands అన్నింటికి కూడా ఇప్పుడు tax పెంచు తెస్తున్నామన్నారు. ఇదివరలో, భూమి తరగతినిబట్టి, water sources ను బట్టి classify చేయడంవల్ల, పన్నుల విషయంలో కొంతవరకు న్యాయం ఉండేదని నిన్ననే మనవి చేశాను. గత 20, 25 సంవత్సరముల క్రిందట, రైతాంతరి settlement రైతుల పైన hard press చేస్తేనే ఒక పెద్ద agitation బయలుదేరింది. 1936 సంవత్సరములో కొన్ని జిల్లాలకు resettlement అయిన తరువాత కూడా ఈ కారణంగా ప్రభుత్వము ఆ resettlement ను stop చేసింది. అది stop చేసి water rate మాత్రం రు. 5 ల నుండి రు. 6 1/4 లకు increase చేశారు. ఐనప్పటికి కూడా 30 సంవత్సరముల క్రింద చేసిన settlement అని మంత్రి గారు చెప్పడమే గాక కొన్ని భూములు under tax అని మనవి చేస్తున్నాను. నేను చెప్పే వాదం అంగీకరించండీ, మానండీ, కాని మీరు చెప్పేవాదం మాత్రం right కాదని మనవి చేస్తున్నాను. అనంతరామన్ కమిటీ కూడా భూమిని 4, 5 తరగతులుగా classify చేయాలని చెప్పింది. fertile lands ఉంటాయి, sandy soil వుంటుంది. ఇంకా ఇతర విధాలా వుంటుంది. వీటి అన్నిటిపైన ఒకేవిధంగా పన్ను వేయడం ఏవిధంగా న్యాయంకాదని మీ దృష్టికి తీసుకవస్తున్నాను. ఆ system ఒకటే కావచ్చు. ఒక కాలువ వెళ్లుతున్నట్లయితే, ఆనకట్టనుంచి చివరివరకు, ఆ కాలవ పొడుగునా fertility of the soil ఒకటే విధంగా ఉండడం అనేది అసంభవము అనే విషయం మంత్రిగారు గుర్తించాలని నేను మనవి చేస్తున్నాను. కొంత దూరమువరకు, అటామనస్ సాయిల్ ఉండవచ్చును. మరికొంత దూరము black cotton soil ఉండవచ్చును. మరికొంత దూరము వెళ్లిన తరువాత, ఆ fertilising elements అన్నీ తగ్గిపోయి, ఎర్రబారిపోయినటువంటి భూమి కావచ్చు. ఆ కాలవ చివరికి పోయేసరికి sandy lands కూడా కావచ్చును అందువల్ల, కాలవ ఒకటేనని, ఆనకట్ట ఒకటేనని అన్నిటికి కూడా ఒకటే విధంగా upgrade చేయాలని, చివరి భూములకు fertility తక్కువగా

ఉన్న భూములకు tax తక్కువ ఉన్నదని భావించడం అనేటటువంటిది సరిఅయినటువంటి అభిప్రాయం కాదని నేను మరొకమారు మనవిచేస్తున్నాను నేను చెప్పినదే మరీమరీ చెప్పడానికి కారణం ఏమిటంటే, మంత్రిగారు కాదు అన్నప్పటికీ, నా దృష్టిలో చాలా తప్పులు జరుగుతున్నాయని, మనము చేసేటటువంటి principle చాలా పొరపాటుగా ఉంటున్నాయని, వాటివల్ల రైతులకు చాలా నష్టం కలుగుతున్నదని, దేశానికి వెన్నెముక అనుకొన్నటువంటి రైతులకు, నూటికి 60 మందికి తప్పకుండా చాలా అన్యాయం చేసినటువంటి వాళ్లను అవుతామనే భావన నా మనస్సులో ఉండబట్టే, నేను చెప్పినదే చెప్పుతున్నాను. అంటివల్ల నేను చెప్పిందే చెప్పుతున్నాను అని మంత్రిగారు అనుకోకుండా తుమించవలెనని, ఈ విషయాలను మరొకమారు పునరాలోచించవలెనని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు కలెక్టరుకు అధికారం ఇచ్చారు ఈ చెరువుల విషయమై మూడవ class లో ఇటువంటి చెరువులు అని ఏమీ చెప్పలేదు 20 acres అని మాత్రం ఒక సూత్రం పెట్టారు అనంతపురం జిల్లా list చూచినట్లయితే, చాలా చెరువులకు 21 acres ఉన్నాయి. కొన్ని చెరువులకు 24 acres ఉన్నాయి. ఈ limit పెట్టడంవల్ల ఏమైంది అంటే, ఒక తాలూకాలోనే, ఒక చెరువుకు ఒక రేటు, మరొక చెరువుకు మరొక రేటు కూడా పడుతున్నది. ఈ principle తప్పు అనడంవల్లనే ఈ రకంగా వ్యత్యాసం వస్తున్నది అందుచేత ryotwari settlement లో కానివ్వండి, లేకపోతే తెలంగాణా ares లో కానివ్వండి, fertility బట్టి వేసినట్లయితే ఎప్పటికీ కూడా, ఒక నాలుగుఅణాలు అటూ ఇటూ పెంచు తక్కువ అయినప్పటికీ, మొత్తంమీద రైతుకు అంత కష్టంగా ఉండదు. Fertility లేనిచోట 20 ఎకరాలు ఆయకట్టును బట్టి మనము ఎప్పుడైతే వేస్తామో, అప్పుడు చాలా పొరపాటు జరగడానికి అది కారణం అవుతుంది వరంగల్లులో కూడా నేను చూచాను. అక్కడ కూడా చాలా చిన్నచిన్న చెరువులు ఉన్నాయి. 23, 24 ఎకరాలు ఆయకట్టుగలవి ఉన్నాయి. అటువంటప్పుడు 20 ఎకరాలు చెరువుక్రింద ఉన్నదానికి ఒక రేటు 24 ఎకరాలు చెరువుక్రింద ఉన్నదానికి ఒకరేటు పడుతుంది. ఈ విధంగా ప్రతి జిల్లాలోను ఉన్నాయి అందుచేత 20 ఎకరాలు ఆయకట్టు అనేటటువంటిది న్యాయమైనటువంటిది కాదు, అంతేకాకుండా, ఈ 20 అనే అంకె ఎప్పుడైతే పెట్టామో, అప్పుడు అది కొంచెము ముందువెనుకకు జరగడానికి అవకాశం కూడా ఉంటుంది. మామూలుగా జమాబంది time లో ఒక్కొక్కప్పుడు కొన్ని ఆయకట్లలో చేర్చడం కొన్నిటిలో remove చేయడంకూడా జరుగుతూ ఉంటుంది. అటువంటప్పుడు, ఈనాడు మనం Statute లో ఒకటి వేసుకొంటే, మరల దానిని మార్చవలసి వస్తుంది. కనుక అన్ని విధాలా కూడా న్యాయమైన సూత్రం మనము అవలంబించవలసి యుంటుంది. ఏ భూమి ఎంత బరువు మోయగలదో అంత పన్ను వేయడం అనేటటువంటిది ఇదివరకు ఉన్నటువంటి విధానము 14 తరగతులు పెంచు అని తోచినట్లయితే, లేకపోతే 27 తరాలు పెంచు అని తోచినట్లయితే, ఎంత రావలసి యున్నదో అది రాగలిగిందైనా చేయండి. అంతేగాని, అసలు ఆ పద్ధతి మానివేసి, fertility తో సంబంధం లేకుండా, produce తో సంబంధం

లేకుండా పన్ను వేయకం అనేటటువంటిది లగినటువంటి పని కాదని నేను మనవి చేస్తున్నాను తరువాత rain fed tank యొక్క exp anation ఈ విధంగా ఉన్నది. "Rain fed ank means a tank which derives supply of water from any soucre other than a river" అన్నారు ఈ rivers అనే టటువంటివి మన 20 జిల్లాలలో ఎన్ని ఉన్నాయి ఆ rivers ఏవో పేర్కొని ఉన్నట్లయితే తీరిపోయేది River ను define చేయడం కష్టమన్నట్లయితే, ఆ rivers ఏవో చెప్పవచ్చును. లేకపోతే definition చాలా weak గా ఉన్నది. ఆ rivers ఎవో చెప్పినట్లయితే, ఏది rainfed tank అవుతుందో, ఏది కాదో చెప్పడానికి వీలవుతుంది తరువాత, ఇపుడు మూడు క్లాజులు అయిపోయినాయి. కాని, ఇందులో ఎక్కడ కూడా remission కు provise కూడా పెట్టలేదు. నేను అందుచేతనే ఒక amendment ఇచ్చాను ఎందుచేతనంటే, statutory గా ఇప్పుడు remission కు హక్కు లేదు. Board Standing orders లో కూడా "remission is a matter of grace" అని వ్రాసినారు. అందుచేత గవర్నమెంటు grace పై నే ఇన్నాళ్లూ రైతు ఉంటున్నాడు ఈవేళ statutory గా మనము ఒక authority తీసుకొని వస్తున్నాము. అందుచేత remission కు కూడా statutory గా ఒక right లేకపోయినట్లయితే, తరువాత ఏదైనా కష్టము ఉన్నట్లయితే, మేము మార్పిస్తాము అని చెప్పినప్పటికీ, అప్పుడు మంత్రిగారికి గాని, కలెక్టరుకుగాని remission ఇవ్వడానికి అవకాశం ఉండదు. కాబట్టి ఇది ఏదో ఒక పద్ధతిలో, ఏదో ఒక proportion లో చేయవలసి యుంటుంది. లేకపోతే చాలా difficulty వస్తుంది. అందువల్ల ఆ remission గురించి ఇందులో mention చేయవలసిన అవసరం ఉన్నది. ఏదో ఒక విధంగా, ఒక proportion లోనైనా, రైతు దానిని పొందడానికి ఇందులో అవకాశం కల్పించవలసిన అవసరం ఉన్నది పలాన పరిస్థితులలో రైతు remission కు apply చేయ వచ్చును అనే మాట ఇందులో లేకపోయినట్లయితే, అంతాకూడా వసూలు చేయవలసి యుంటుంది. వదలడానికి ఎక్కడకూడా వీలుండదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు Board Standing orders లో వ్రాసిన ప్రకారం అయితే, remission అనేది ప్రభుత్వానికి ఇష్టమయితే ఇవ్వవచ్చును, లేకపోతే లేదు. అంతేగాని రైతుకు మాత్రం హక్కు ఉండదు. రైతుకు గనుక అటువంటి హక్కు ఇందులో create చేయకపోయినట్లయితే, తరువాత కొన్ని కొన్ని పరిస్థితులలో రైతు చాలా ఇబ్బందిపాలు అవుతాడు. ప్రభుత్వముయొక్క ఇష్టము ఉన్నట్లయితే ఇప్పుడు మంత్రిగారు మంచివారు కాబట్టి, remission కు orders pass చేయవచ్చును, తరువాత మంత్రిగారు మారిపోవచ్చును, బోర్డు మెంబర్లు మారిపోవచ్చును. ఎప్పుడైతే statutory గా హక్కు లేదో, అప్పుడు దానిని claim చేయడానికి వీలుండదు. అందువల్ల దీనికి provision ఉండాలని కోరుతున్నాను ఈ remission విషయమై సుందరయ్యగారు కూడా ఒక amendment పెట్టారు నేనుకూడా ఈ విషయమై ఒక amendment ఇచ్చాను. ఇది రెండు భాగాలుగా ఉన్నది. అందులో మొదటి భాగాన్ని నేను move చేయడంలేదు. రెండవ భాగాన్ని move చేస్తున్నాను. సుందరయ్యగారు move

చేసినదాన్ని support చేస్తే, మొదటిభాగము సరిపోతుంది ఇప్పుడు ఈ Section అంత అయిపోవడంతో, ఈ రోజునుంచి, ఇక మీదట, ఎవరైతే దేశానికి వెన్నెముక అని అనుకొంటున్నామో, అటువంటి రైతులకు దెబ్బ తలుగుతుంది కాబట్టి, ఈ సమయంలో మరొక మారు ప్రభుత్వం దృష్టికి కొన్ని విషయాలు తీసుకురాక తప్పదు అని భావిస్తున్నాను. మన భారత దేశంలో అన్ని రాష్ట్రాల లో కూడా per capita average income చూచి నట్లయితే, India average per capita income 289 అయినట్లయితే ఆంధ్ర రాష్ట్రములో 261 ఉన్నది. అందులో తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో ఇది అంత కంటె చాలా తగ్గి పోతున్నది. అందుచేత అది బాగా గమనించి ఉంచాలి. భారత దేశంలో average per capita taxation level —రు 24 లు ఉన్నది; ఆంధ్ర దేశంలో రు 30 లు ఉన్నది, అనగా ఇంకా రు 6 లు హెచ్చు ఉన్నది. per capita income లో ఆంధ్రదేశం తక్కువ లెవెల్‌లో ఉన్నది, taxation లో average కన్న హెచ్చు ఉన్నది. ఈ పరిస్థితులు మంత్రిగారు దృష్టిలో ఉంచుకోవాలి. per caipta debt ఇప్పుడు ఎంత ఉన్నదో నాకు తెలియదుగాని హెచ్చుగానే ఉంటుంది. మన ఆర్థిక పరిస్థితుల situation అంతా మనవిచేశాను. ఈ పన్ను రాయలసీమలో కూడ బాగా హెచ్చుగా పడుతుంది. లోకనాధంగారు వారి రిపోర్టులో వ్రాశారు. "Anantapur, Cuddapah and Kurnool are long known as the stalking ground of famines populated and economically vulnerable places." Rainfall తక్కువగా uncertian గా ఉంటుందని చెప్పారు. Confronted by frequent famines and droughts, farmers struggle for existence There are sizeable mineral deposits but they are not exploited and the region remains naturally most backward in the State which also explain why the majority of people have to cling to agriculture though it is precarious and unrewarding for livelihood. నిన్న మంత్రిగారు చెబుతూ శిస్తులు ఇచ్చు కుంటూనే ఉన్నారు కదా, భారం అంటే ఏమి న్యాయం —అన్నారు వారు ఆ భూమిని వదలి ఇంకొక చోటకు వెళ్లటానికి వీలులేదు. Immigration laws అడ్డుగా ఉన్నవి పూర్వ కాలంలో మన East coast నుంచి రంగూన్‌గాని, సింగపూర్‌గాని జీవనోపాధి కోసం వెళ్లుచుండెడి వారు. ఇప్పుడు దేశం వదిలి బయటకు వెళ్లటానికి వీలులేదు. ఇక్కడ మనకు పరిశ్రమలైనా లేవు. తిండి గడిచినా; గడవక పోయినా ఆ భారం భరిస్తూ భూమిని అంటి పెట్టుకొని ఉండవలసినదే. అందువల్ల శిస్తుభారం ఎక్కువయితే భూమిని అంటి పెట్టుకు ఎందుకు ఉన్నారని అడుగుటలో న్యాయం లేదు. మన agricultural economy అంతా subsistance level లో ఉన్నదని అన్నారు. అంటే—ఏదో దంచిన దానికి బొక్కినదే కూలి—అన్నట్లు ఒక సామెత ఉన్నది వ్యవసాయం చేసుకొంటున్న నూటికి 60,70, మంది వరకు wages గిట్టుబాటు అవుతున్నవి తప్ప sowing లేదు. 'Law productiviy of agriculture'—అన్నారు. అది చాల latest report. ఈ పరిస్థితులలో అదనపు పన్నులు వేయుట న్యాయం కాదు అని వారి దృష్టికి తెస్తున్నాను.

Valuation పెంచు అయినది అన్నారు; గాని purchasing power ఎంత ఉన్నదని ప్రశ్న వేశాను. అది తెలిస్తే ఇది real value కాదని అర్థము అవుతుంది. ఈ రిపోర్టులో వ్రాశారు "Due to heavy demand for leased lands by small holtdeis and landless labourers, rents are found to be exhorbitant. In any case, the enants get nothing more than their daily wages from the lands taken on lease

ఈ pressure వల్ల values పెంచు అవుతున్నవని వ్రాశారు "As the land prices are increasing out of proportion to the net income derived from the farm, due to pressure on land, these uneconmic holders are developing a tendency to sell these rather than develop intensive cultivation.

అదే ఇక్కడ అవుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు నూటికి 60 మంది రైతులకు భూమికి ownership ఉన్నదని చెప్పుకునే సంతృప్తి అయినా ఉన్నది. ఇప్పుడు ఈ చట్టం అమలు అయితే ఒకటి రెండు సంవత్సరాలలో ఇప్పుడు owners గా ఉన్నవారు కూలిజనం క్రింద మారిపోవలసి వస్తుంది. ఏ సమయంలో ఈ పన్నులభారం వేయదలచుకున్నామో గమనించండి ఈ రిపోర్టులో ఉన్నది- "Almost more of these holdings yield enough income to maintain the families dependant upon them and therefore they have to supplement their income through varied non-agricultural occupations. The income available for non-agricultural operations is uncertain and not dependable. Most of the families are in debt. ఇటువంటి పరిస్థితులలో ఈ అదనపు పన్ను భారం వేయటానికి ఈ బిల్లు నడుస్తోంది. మంత్రిగారు జాగ్రత్తగా ఆలోచించి ఇప్పటికైనా అమెండ్ మెంట్స్ తీసుకురావచ్చును; పునరాలోచన చేయవచ్చును; ఏ దైనా చేయవచ్చును, వారి చేతుల్లో మెజారిటీ ఉన్నది. ఏదో విధంగా తక్కువ ఉన్న భూములపైన, తక్కువ ఉన్న రైతుల పైన ఈ భారం తగ్గించటానికి సర్వ యత్నాలు చేయాలని, అటువంటి భారం వారికి దైవం పుట్టిస్తాడని ఆశిస్తున్నాను. నమస్కారములు.

(శ్రీ విరల్ రెడ్డి(నరసాపూర్) —అధ్యక్షా, రెండవ కేటగరిపైన, మూడవ కేటగరిపైన చాల మంది మాట్లాడారు ప్రభుత్వం దేనిని బట్టి ఈ పన్ను వేస్తున్నదో అవగాహన కావటంలేదు. పూర్వం నైజాం హయాములో పన్ను వేసేటప్పుడు భూమి సారవంతాన్ని బట్టి, పండే పంటను బట్టి, విలువనుబట్టి పన్ను వేసే వారు. ఇప్పుడు గుడ్డివాని చేతికి రాయి ఇస్తే ఆ రాయి ఎక్కడ తగులుతుందో అర్థముకానట్లుగా ఈ పరిస్థితి ఉన్నది మెదక్ జిల్లాలో జహీరాబాదులో చెరువులు, మాకు అందిన భోగట్టాను బట్టి, 895 ఉన్నవి. అక్కడ ప్రతి చెరువు క్రింద పూర్వపు ధర ఎక్కువ ఉన్నదంటే నూరుపాళ్లకు ఎక్కువ పెంచబోమని రెండవ కేటగరీలో చెప్పారు. నూరుకంటె ఎక్కువ ఉంటే తగ్గిస్తామని ఎక్కడా లేదు. మెదక్ డిస్ట్రిక్టులో చెరువుల క్రింద 6 నుంచి 12 వరకు రేటు ఉన్నది. అది ఇప్పుడు పెంచితే 15 వరకు పోతుంది. అంటే 100 పాళ్ల కన్న ఎక్కువ అవుతుంది. రెండవ పంట పండుతుందని ఆలోచిస్తే 8, 10, 12 ఉంటే దానిని పెంచితే 100 పాళ్లకన్న ఎక్కువ పెరుగుతోంది. 100 పాళ్లకంటె పెరగకూడ

దని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు కాని పెరుగుతుంటే తగ్గించే అమెండ్ మెంట్ లేదు ఇప్పుడు 8 నెలలకు నీరు ఇచ్చే చెరువులున్నవి వాటికి 6 నుంచి 12 వరకు రేటు వేశారు మూడు నెలలలో పంటలు సరిగా పండవు. మరి దేనిని బట్టి ఈ పన్నులు వేశారో అర్థం కావటంలేదు. మూడునెలలు నీరుఉండే చెరువులక్రింది భూములలో ఏమిపంటలు పండుతాయో ఆలోచించ వలసిఉంది. ఆ భూములపైనకూడ పన్ను పెంచటం న్యాయంకాదు. అక్కడ కూడ నూరు శాతం భూమిశిస్తు పెంచుతున్నారు. మూడునెలలు నీరుఉన్న కుంటలక్రింద రెండుపంటలు పండే భూములు ఉండవు. అక్కడకూడ పన్ను ఎందుకు పెంచుతున్నారో తెలియదు. ప్రభుత్వం భూమిశిస్తు ఏసూత్రం, ఏసిద్ధాంతం ఆధారంగా పెంచుతున్నదో అర్థంకావటంలేదు. భూముల సారంబట్టి, వర్షాధారంబట్టి అక్కడ ఉన్నటువంటి కమ్యూనికేషన్స్ సౌకర్యాలను బట్టి పన్ను వేయవలసిఉంటుంది ప్రభుత్వం ఏసూత్రమును అనుసరించకుండా, ఇష్టంవచ్చినట్లు పన్ను పెంచటం జరిగింది కాబట్టి ప్రభుత్వం యీ పన్ను పెంచింపు విషయంలో జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. రెండవ కేటగిరిలో ఉన్న భూములను మూడవకేటగిరిలోచేర్చి, మూడవకేటగిరిలో ఉన్న భూములను నాలుగవకేటగిరిలో చేర్చి పన్ను వేయాలని కోరుతున్నాను.

*శ్రీ జి చినవెంకన్న (ఉరవకొండ).— అధ్యక్షా, ఈ లిస్టు ప్రకారం చూస్తే అనంతపురంజిల్లాలో పన్ను రేట్లు బ్రహ్మాండంగా పెరుగుతున్నాయి. ఈనాడు 0-8-0 ఉన్న శిస్తు 9 రుల వరకు పెంచుతున్నారు అంటే 1800 % వరకు పన్ను పెరుగుతున్నదన్నమాట. అనంతపురంజిల్లాలో మూడుసంవత్సరాలకు ఒకసారి వర్షంవస్తుంది. ఈ దఫా అక్కడ నాలుగు సంవత్సరాలనుండి వర్షంలేదు, త్రాగడానికి నీరులేదు అన్న విషయం అందరికి తెలిసినదే. అనంతపురంజిల్లాలో అటువంటి పరిస్థితి ఉన్నప్పుడు, అక్కడి చెరువులక్రింద భూములపై విపరీతంగా పన్ను పెంచటం ఏమి న్యాయం? ఉరవకొండ సబ్ తాలూకాలో పల్లెచెరువు ఉంది. దానిక్రింద 181 ఎకరాలు సాగవుతుందని వ్రాశారు. అసలు ఆ చెరువుకు చాలాఏళ్లనుండి నీరు రావటంలేదు. వర్షం పడితేనే ఆ చెరువులోకి నీరువస్తుంది. తక్కిన సమయాలలో ఆ భూములను బావులద్వారా సేద్యం చేసుకొంటున్నారు అక్కడకూడ తొమ్మిది రూపాయల వరకు పన్ను పెంచుతున్నారు. బట్టంచెరువుకు ఎనిమిదేళ్లనుండి నీరురావటంలేదు. అక్కడి భూములలో బావులద్వారా వేద హరిజనులు కష్టపడి సేద్యంచేసుకొని పంట పండించుకొని జీవిస్తున్నారు. ఆ భూములనుకూడ చెరువుక్రింది భూములుగా లెక్కవేస్తున్నారు. అసలు వాస్తవానికి ఆ చెరువులలో ఎంతకాలం నీరు ఉంటున్నదనేది చూడకుండా ప్రభుత్వం కళ్లుమూసుకొని ఫలానా చెరువులు ఎనిమిది నెలలు నీళ్లు ఉండే చెరువులని, ఫలానాచెరువులు 4 నెలలు నీళ్లు ఉండే చెరువులని నిర్ణయించి విపరీతంగా పన్ను పెంచటం చాలా అన్యాయమైన విషయము. అసలు అక్కడ చాలా చెరువులు వూడిపోయాయి. బట్టంచెరువు వూడిపోయి చాలాకాలంఅయింది అయినా అక్కడ బట్టంచెరువు ఉన్నట్లు చూపిస్తున్నారు. అనంతపురంజిల్లాలో 5 నుండి 8 నెలలు నీళ్లు ఉన్న చెరువులని

ప్రభుత్వం నిర్ణయించిన చెరువులను 3 నుండి 5 నెలలు నీళ్లు ఉన్న చెరువులని ప్రభుత్వం నిర్ణయించిన చెరువులను యీ లిస్టునుండి తీసివేసి, వాటిక్రిందఉన్న భూములను డ్రయి భూములక్రింద లెక్క వేసి పన్ను విధించాలని కోరుతున్నాను. "ఈ భూమిశిస్తు హెచ్చింపు చాలా అన్యాయము. ఈ బరువు రైతులు మోయలేకుండాఉన్నారు" అని ప్రజలు, పత్రికలు, అన్నిపార్టీల ప్రజలు చెప్పినప్పటికీ ప్రభుత్వం మొండితనంగా యీబిల్లు పాస్ చేసి చట్టం చేయబోతున్నది. మన రైతులపైన మోయలేని భారాన్ని మోపుతూ పన్ను విధించటం అన్యాయ మని చెబుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ క్లాజు ఇదివరకునుండి ఉన్నటు వంటి భూమిశిస్తు విధానాన్ని, నీటి తీరువా విధానాన్ని మొత్తం తలక్రిందులు చేస్తున్నదని చెప్పవలసి ఉంది ఇదివరకు ప్రభుత్వం భూములను అనేక తరాలు నిర్ణయించారు భూములను పరిశీలించారు. సాయల్ సర్వే చేశారు. మనం సీలింగ్ యాక్టు చేసినప్పుడు భూముల తరాలనుబట్టి సీలింగ్ నిర్ణయించటం జరిగింది. తెలుగులో ఒక సామెత ఉంది. స్త్రీలు "ప్రతానామ్ ఉత్తమ వ్రతం" అంటారు. స్త్రీలు ఏ వ్రతం చేసుకొన్నప్పుడు— ఆ వ్రతమే చాలా గొప్పదని చెప్పుకొంటూ ఉంటారు. అలాగే మన ప్రభుత్వం కూడ ఏ బిల్లుతెస్తే ఆ బిల్లుయే గొప్పదని చెప్పటం జరుగుతున్నది. సీలింగ్ విషయం వచ్చినప్పుడు భూమికి సీలింగ్ తరాల ప్రకారం చేస్తున్నామన్నారు భూములపై వచ్చే ఇన్‌కమ్‌బట్టి సీలింగ్ నిర్ణయించమని మేము అంటే— ఇన్‌కమ్‌బట్ట కాదు, తరాల బట్టి చేస్తామని ఆ నాడు చెప్పి, ఆ ప్రకారం సీలింగ్ నిర్ణయించారు ఇప్పుడు ఆ తరాలనేవేవీ లెక్కలోకి తీసుకోకుండా, అన్ని భూములపైన ఒకే విధంగా భూమిశిస్తు హెచ్చుచేస్తూ యీ బిల్లు తీసుకువచ్చారు. భూముల తరాలతో సంబంధంలేకుండా మాక్సిమమ్, మినిమమ్ పన్ను రేట్స్‌ను ప్రభుత్వం నిర్ణయించింది. ఒక మినిమమ్ రేటు పెట్టి- తరాల పద్ధతిలేకుండా చేస్తున్నారు. ఒక మినిమమ్ రేటు పెట్టి- ఆ రేటుకు తగ్గకుండా, ఒక మేక్సిమమ్ రేటు పెట్టి- ఆ రేటుకు హెచ్చకుండా పన్ను వేయబోతున్నారు అంటే- రెండు తరాలు మాత్రమే ఏర్పాటు చేస్తున్నారన్నమాట ఇది చాలా అన్యాయమైన పరిస్థితి. ప్రభుత్వం ఇంత తొందరపడి యీ బిల్లు పాస్ చేసుకోవటానికి ఎందుకు ప్రయత్నిస్తున్నదో తెలియదు మేము చెప్పింది ప్రభుత్వం విని ఉపయోగకరమైన పద్ధతులలో బిల్లు మారుస్తుందనే ఆశ మాకు పోయింది. మేము చెప్పింది ప్రభుత్వం వింటుందనే ఆశ పోయింది. మేము ఇక నిరాశలో పడ్డాము. మేము చెప్పేది వినకుండా ప్రభుత్వం చెవులు మూసుకొని కూర్చున్నది. ఈ షెడ్యూల్సులో చెరువుల పేర్లు మాత్రమే వ్రాశారు, అవి ఏ జిల్లాలో ఉన్న చెరువులో- ఆ జిల్లా పేరు వ్రాయలేదు. ఒకే పేరుగల చెరువులు మూడు నాలుగు జిల్లాలలో కూడ ఉన్న సంఘటనలు ఉన్నవి. ఆత్మకూర్ చెరువు- నెల్లూరు జిల్లాలోనూ ఉంది; గుంటూరుజిల్లాలోనూ ఉంది, నిజామాబాద్ జిల్లాలోనూ ఉంది. షెడ్యూల్‌లో

పెట్టిన ఆత్మకూర్ చెరువు ఏ జిల్లాలోని చెరువో తెలియదు. జిల్లాలవారీగా- ఆ చెరువుల పేర్లు, అవి ఎక్కడ ఉన్నవో, ఆ స్థలాల పేర్లుకూడ సూచిస్తూ యీ షెడ్యూల్‌లో వ్రాసే ఓపిక ప్రభుత్వానికి ఎందుకు తక్కువ అయింది? ఈ లిస్టులో ఉన్న పేర్లు ప్రభుత్వం ఎప్పుడుపడితే అప్పుడు శాసనసభ దృష్టికి తేవలసిన అవసరం లేకుండానే ఉపసంహరించుకొనే అవకాశం అధికారం తీసుకొంటూ మంత్రిగారు ఒక సవరణ తీసుకువచ్చారు.

రెవిన్యూ మంత్రి (శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి) :— ఆ సూచన సుందరయ్యగారే చేశారు అమెండ్‌మెంట్ ఎవరు తీసుకువచ్చినప్పటికీ— ఆ సూచన బాగానే ఉన్నది, అంగీకరించటానికి అభ్యంతరం లేదని చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఆ సవరణ చాలా అవసరమనే నేనుకూడ చెబుతున్నాను అది అంగీకరించవలసిందేనని చెబుతున్నాను. అయితే సుందరయ్యగారి సవరణను మీరు (మంత్రిగారు) తీసుకు రావలసిన అవసరం ఏమిటి?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — ఆ సవరణ వారు ఇచ్చినప్పటికీ- అది ఒప్పుకోటానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ప్రభుత్వ పక్షంలోని కొందరు- వెనుకబెంచీల మీద కూర్చున్న వాళ్లు- ప్రతి నిమిషం ప్రభుత్వాన్ని ముల్లుకర్రతో బొడుస్తుండటంవల్ల, కొద్దిగా దెబ్బ తగిలి, యీ బిల్లులో కొన్ని మార్పులు తీసుకువస్తూ మంత్రిగారు కొన్ని సవరణలు తీసుకురావలసిన అవసరం ఏర్పడింది తమపార్టీకి సంబంధించిన మనుష్యులకు యిచ్చుకోడానికి ఉపయోగపడుతుందని చెబుతున్నాను ఇచ్చుకోవడం తప్పు అని చెప్పడంలేదు. కావాలనే చెబుతున్నాను చేయండి అనే చెబుతున్నాను Partial గా కొన్నిటికి తీసుకొని తక్కినవి ఎగగొడతారేమోనని పొచ్చరిక కోసం నేను చెపుతున్నాను అందువల్ల యిది party ends కోసం ఉపయోగపడుతుంది. Privilege ఉన్నవాటిలో చిన్న concession వచ్చినదని సంతోషిస్తున్నాను. Notification విషయంలో మాకు తెలుసు. Notifications కావాలంటే కలెక్టర్లను ఎవరు ఒత్తిడిచేస్తే వాళ్ళకు చేస్తారు. తక్కినవాళ్ళకు ఎంత న్యాయంగా ఉన్నప్పటికీ చేయరు. (Interruption) సుందరయ్యగారు పెడితే ఒప్పుకోరనే భయం మాకు ఉన్నది గవర్నమెంటు ఎంత prestige లో ఉన్నారంటే - ఏమాత్రం అవతలనుంచి ఒప్పుకున్నా ప్రమాదం వస్తుందనే భయంకరమైన prestige లో ఉన్నారు. ఆ prestige తో బ్రతుకుతున్నప్పుడు జనానికి సౌకర్యమైనా వస్తుందని ప్రభుత్వాన్నే చేయమని సుందరయ్యగారు చెప్పారు. అదిమేము వార్నిస్తున్నాము. ఎవరైతే ఒత్తిడి తీసుకురాగలరో వాళ్ళకుమాత్రమే notification ముందు యిస్తారని మా అనుమానం. అట్లాకాకుండా liberal గా యిస్తే సంతోషిస్తాము తరువాత రాష్ట్రగెజిట్ ఎక్కటే అందరికీ అగుపడే కాగితం. ఇదివరకు ఆంధ్ర area లో జిల్లా గెజిట్‌లు అచ్చు అవుతున్నాయి ఇప్పుడు regular గా వచ్చే గెజిట్‌లు పోయాయి. ఏపూటకు ఆపూట, కావాలంటే, కాగితం అక్కడెక్కడో press లో అచ్చు

వేసుకొని record లో గుచ్చి ఉంచడానికి మాత్రమే గెజిట్‌లు వస్తున్నాయి తప్పితే ఇదివరకు periodical గా గెజిట్‌లు వచ్చే పద్ధతి పోయింది. మొత్తం మీద Gazette system ఉన్నదని చెపుతున్నారు ఆ Gazette తో పాటు perennial Gazette లో కూడ publish చేస్తే విలువ ఉంటుంది అది చేయండి అని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను మేము యింత మొత్తుకున్నాము, ప్రజలు మొత్తుకున్నారు Press మొత్తుకున్నది ఇది ఎందుకు వచ్చినదని దేశం వలవలా ఏడుస్తున్నది. ఇప్పటికైనా హృదయం ఉన్నట్లయితే ఈ బిల్లును ఉపసంహరించటం అయినా చేయండి. లేకపోతే minimum తీసిపారేసి ఉన్నదానిలో అట్లాగే ఉంచండి లేకపోతే ప్రభుత్వానికి ప్రజలు జవాబు చెప్పితీరుతారు. దీనిని నేను వ్యతిరేకిస్తున్నాను

*శ్రీ పి. సుందరయ్య — అధ్యక్షా, మరల మరొక పర్యాయం మా సవరణల గురించి మంత్రిగారికి ఈ శాసనసభా వేదికమీద వివరించగలప్పుడు చెప్పినదే చెప్పుతూ ఉంటారు అందుచేత ఎక్కువ సమాధానం చెప్పేదానికి ఏమి లేకపోతున్నదని నిన్న మంత్రిగారు చెప్పారు. అది సరైనదేకావచ్చు ప్రజల తరఫున మేము యిక్కడికి వచ్చినప్పుడు ఒకపర్యాయం కాకపోతే నూరు పర్యాయాలు అయినా, ఎప్పుడెప్పుడు ప్రజలకు నష్టం కలుగుతున్నదో దానినిగురించి పదే పదే చెప్పడమే మేము చేయగలిగినపని. శాసనసభలో మెజారిటీ అధికార పార్టీకి ఉన్నప్పుడు ప్రతిపక్షం చేయగలిగింది అంతకన్న ఎక్కువ ఏమి లేదు అందుచేత మరొక పర్యాయం మంత్రిగారికి ఈ శాసనసభా వేదికమీద మా సవరణలు గురించి విచారించాల్సివస్తుంది Gradation ప్రకారం అదనపు పన్ను వేయాలని విశ్వనాధంగారు 20వ సవరణలో చెప్పారు ఎకరంనుంచి 6 ఎకరాలలోపు ఉన్నవాళ్ళమీద అదనపుపన్ను పడకుండా, 7 నుంచి 12 ఎకరాల మధ్య ఉన్నవారికి 100 కి 5 శాతం మాత్రమే పెంచేటట్లు 13 నుంచి 18 ఎకరాలు ఉన్నవాళ్ళకు 10 శాతం మాత్రమే పెరిగేటట్లు, 19 ఎకరాలు దాటినట్లయితే 15 శాతం పెంచాలని చెప్పడం జరిగింది. నారాయణరెడ్డిగారు ఒక సవరణ పెట్టారు. షెడ్యూలులో రానటువంటి చెరువులన్నిటికీ maximum 12 రూపాయల కన్న ఎక్కువ ఉండకూడదు అని maximum 7 రూపాయలు ఉంటే సరిపోతుంది, 9 రూపాయలవరకు ఉండాల్సిన అవసరంలేదు. Water rate వేరేచేసి, మెట్టకిస్తు వేరేచేసి రెండింటిని కలిపినప్పుడు 7 రూపాయలు maximum ఉండాలని చెప్పారు. ప్రభుత్వం రు. 9, 15 లు అని పెట్టిఉన్నది ఇటువంటి సామాన్య సవరణలు కూడ అంగీకరిస్తుందో లేదో చూడాల్సి ఉంటుంది. చిన్న చెరువుల విషయంలో కనీసం 5 ఎకరాలు ఉన్న మనిషిమీద మినహాయించాలి. అందుకనే మేము 1% కన్న ఎక్కువ వేయాల్సిన అవసరం లేదు అని మరల పెడుతున్నాము. 5 ఎకరాలు అంగీకారం కాకపోతే కనీసం ఒక ఎకరం ఉన్న వాళ్ళ మీదనైనా ఈ అదనపు పన్ను తీసివేయమని యింకొక సవరణ పెడుతున్నాము. పూర్తిగా మినహాయింపుకు అంగీకరించకపోతే ఇప్పటిలాగ 100 కి 100 పాళ్ళు అని పెంచకుండా కనీసం 10 ఎకరాలలోపల వాళ్ళమీద, 5 ఎకరాలలోపు వాళ్ళ

మీద, 2 ఎకరాలలోపు వాళ్ళమీద, ఎకరంలోపు ఉన్నవాళ్ళమీదనైనా 100 కి 10 కన్న పెంచవద్దు 10 % చాలదు మేము ఒప్పుకోము అంటారా? 20 % కైనా పెంచవద్దు, లేదా 30 % కైనా పెంచవద్దు, 40 % కైనా పెంచవద్దు. ఎక్కడైనా కాస్త తగ్గించండి అని తిరిగి సవరణలు మేము పెట్టడం జరిగింది. 'Principle కాబట్టి యిది సాధ్యంకాదు' అని అంటారు. జాయింటుపట్టాలు విడదీసి, పంచుకున్నప్పుడు, పట్టా కరణం దగ్గర ఉన్నప్పుడు, ఫలానా వ్యక్తికి minor గాని, స్త్రీ గాని, పురుషుడు గాని అతనిపేర ఎన్ని ఎకరాలు ఉంటే ఆ ఎకరాలను బట్టి పన్ను వేసేదానికి ప్రభుత్వానికి ఏరకంగా అసంభవం అవుతుంది? ఒక్కటే అసంభవం Gradation పద్ధతిప్రకారం వేస్తే తరించుకోగలిగిన వాళ్ళమీద పడుతుంది. వాళ్ళమీద పడడం మాకు యిష్టంలేదు కాబట్టి ఒక ఎకరం ఉన్న వాళ్ళనైనా, 2 ఎకరాలు ఉన్నవాళ్ళమీద అందరిమీద సమానబరువు మోపుతాము పెద్దవాళ్ళను ఆ రకంగా కొంతవరకు మేము మినహాయింపు చేసుకుంటాము. లేకపోతే లాభంలేదు అనేరీతిగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. తప్పితే మరేమిలేదు అందుచేత మేము ఆ సవరణలు అన్నీ యివ్వడం జరిగింది ఆ సవరణలు అంగీకరించకపోతే పోని 100 కి 100 పాళ్ళు పెంచడం సరైనది కాదు కనీసం 20 పాళ్ళు, 10 పాళ్ళు, 25 పాళ్ళు, 33 పాళ్ళు, 50 పాళ్ళు ఏదో తగ్గించండి. రైతుమీద అనవసరంగా ఎక్కువ భారాన్ని మోపవద్దు అని సవరణలు యివ్వడం జరిగింది. దానికి కూడ మంత్రిగారు అంగీకరించక పాతపాటే చెబుతున్నారన్నారు, నేను మరల పాతపాటే పాడక తప్పదు. మేము ఇంకొక సవరణ యిచ్చాము 100 కి 100 పాళ్ళు పెంచినప్పుడు minimum 9 రూపాయలు వుండాలి, maximum 15 రూపాయలు పెట్టాము. యిదివరకే తక్కువ పన్ను ఉడుతున్న వాటిమీద ఈ రోజు rationalise చేసేటప్పుడు 9 అయినా పెట్టకుండా వుండడం ఎట్లా అంటున్నారు. మాకు మంత్రిగారికి మొట్టమొదటినుంచి ఉన్న వివాదం యిదే ఇదివరకు పంటలు తక్కువ వున్నాయి. భూమి సారహీనంగా వున్నది అ ప్రాంతాలలో ఆదాయం తక్కువ కాబట్టి అక్కడ పన్ను ఆరోజు 3 రూపాయలు వేసి వుంటే అదే రోజులలో బాగా పంట పండుతుంది అని మంచి సారవంతమైన భూములలో 9 రూపాయలు వేశారు. తరం అంటే యిదే అర్థం అని అనేక పర్యాయములు చెప్పాము సారహీనమైన భూములు అని వీటిలో under tax చేశాము ఇప్పుడు వీటిని సమానత్వానికి తీసుకువస్తున్నాం అనేది ఏరీతిగాకూడ సరైనది కాదు. ఇదివరకు సారహీనమైన భూములుగా పరిగణించి తక్కువరేటు నిర్ణయించిన వాటిమీద, ఈ రోజు పంటలు పెరిగినాయి, ఆ ప్రాంతాలలో ఆదాయం పెరిగింది అంటే—ప్రభుత్వం యిచ్చిన లెక్కలు, Agriculture Department యిచ్చినవిగాని, Economic Bureau యిచ్చినవిగాని, Finance Department యిచ్చినవిగాని, రైతులు యిచ్చినవిగాని, అనంతరామన్ కమిటి యిచ్చినవిగాని ఎ investigation అయినా చూడండి per acre yield general గా పెరగలేదు. ఆంధ్రదేశంలో సాగవుతున్న మాగాణి 80 లక్షల ఎకరాలు ఉన్నట్లయితే అందులో ఏ 4, 5 లక్షల ఎకరాలలో చెరుకు పండే చోటనో, అరటి తోటలు, నిమ్మ తోటలు, వేసుకున్నచోట లేక పట్టణాలకు దగ్గరగా కూరగాయలు వేసుకొని పెంచుతున్నట్లయితే అటువంటిచోట్ల

ఆదాయం పెరిగితే పెరిగి వుండవచ్చు. ఎక్కువ ఎరువులు, ఎక్కువ సదుపాయాలు వుండబట్టి పంట పెరిగితే పెరిగి వుండవచ్చు. General గా చూసుకున్నప్పుడు సగటు పంట పెరగలేదు. ధరలు పెరిగినప్పటికీ, ఖర్చులుకూడ పెరుగుతున్నాయి. సగటు పంట పెరగనప్పుడు రైతుయొక్క ఆదాయం పెరగలేదు రూపాయలలో పెరిగింది అంటారు. ఆ రూపాయలతో కొనుక్కొనే వస్తువులన్నీ పెరిగినాయి. రైతుయొక్క నిజమైన ఆదాయం ఏ రీతిగాకూడ పెరగలేదనేది మా వాదన. ప్రభుత్వం యిచ్చిన లెక్కలనే quote చేశాము. మాని మంత్రిగారు ఆ వాదన అంగీకరించడంలేదు. ప్రస్తుతానికి మేము చేయగలిగింది ఏమి లేదు. అందుచేత మరల మేము amendment యిచ్చాము. '9' తీసివేయండి '5' పెట్టండి లేక '6' పెట్టండి. అంతేగాని 9 అని చెప్పి 100 కి 100 పాళ్లు పెంచడం, 800 దాకా తీసుకుపోవడం సరైనది కాదు. అటువంటి భూములు ఆంధ్రప్రాంతంలో ప్రభుత్వం యిచ్చిన లెక్కలనుబట్టి చూసినట్లయితే 5 లక్షల ఎకరాలు వున్నాయి. వాటి 9 రెట్లు పెంచడం న్యాయం కాదు ప్రభుత్వం అన్నట్లు 100 కి 100 పాళ్లు వేసినప్పటికి 5, 6 రూపాయలకన్న minimum ఎక్కువ పోదు. ఆ category కి 5 రూపాయలకన్న ఎక్కువ minimum పెట్టాల్సిన అవసరం లేదు అని చెప్పితే, 5 ఒప్పుకోకపోతే రైతుమీద ఎంత తక్కువ భారం పడితే అంతే మంచిది. కాబట్టి '6' ఒప్పుకోండి లేక '7' ఒప్పుకోండి లేక '8' ఒప్పుకోండి ఒక దశలో సెలెక్టు కమిటీలో కూడా కాంగ్రెసు పార్టీ సభ్యుడే ఎనిమిది రూపాయలని ప్రతిపాదించారు. మరల ప్రభుత్వానికి నష్టంవస్తుందని 9 క్రింద నిలబెట్టారు. 9 నుండి 15 అని గాకుండా 5 నుండి 10 దాకా వుండాలని నావాదన. లేదా, అయిదు నుండి అంగీకరించక పోతే ఆరు నుండి అయినా అంగీకరించమనండి. ఆసవరణను మేము మరల యీ సందర్భంలో కూడా తీసుకురాక తప్పడంలేదు. మేము యిచ్చిన సవరణలలో మూడవ కేటగిరీ కూడా వుంది 20 ఎకరాలకు లోపువున్న కుంటలకు 6 నుండి 12 రూపాయల దాకా, 50% చరకు పన్ను పెరగాలని ప్రభుత్వం చెప్పడం జరిగింది. పర్రె కాల్వలు, ఊటకాల్వల క్రింద వుండే వాటిలో 80 ఎకరాలలోపలి వరకు దీనిని వర్తింపజేయాలని మేము ప్రతిపాదించాము. ప్రభుత్వం దీనిని నిరాకరించి వేరే కేటగిరీలో ఏర్పాటు చేసింది పర్రెకాల్వలు, ఊటకాల్వలు క్రింద లక్ష ఎకరాల కంటే ఎక్కువలేదు. కనుక దీనిని 5 నుండి 10 రూపాయలకు చేయమని మా సవరణ. మేము లెక్కలు తీసి చూశాము. తెలంగాణాలో రెండు లక్షల ఎకరాలు, ఆంధ్రలో 4 లక్షల ఎకరాలు మూడు నెలలు తప్ప నీరు సరఫరా చేయని చెరువులున్నాయి కనీసం నూరు ఎకరాలలోపలవున్న మైనర్ యిర్రిగేషన్ చెరువులన్నింటిని మూడవ కేటగిరీ క్రిందకు తీసుకురావలయునని మా సవరణ ప్రభుత్వం దేనినీ అంగీకరించడానికి తయారుగాకపోతే మేము ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం ఎంత చెప్పినా వినకుండా పన్ను భారం వేస్తున్నది అని చెప్పవలసివస్తుంది. లిఫ్టు యిర్రిగేషన్ గూర్చి ఎక్కడా ఏమీ చెప్పలేదు. వర్షంపడినప్పుడు ఒక వాగు నుండి ఆయిల్ యింజన్స్‌ద్వారా నీరు తీసుకుంటే దానికేవిధంగా రేటు నిర్ణయించాలో చెప్పలేదు. దానికి అయిదవ కేటగిరీ క్రింద మేము పెట్టాము.

పత్రికాల్వల క్రిందవలెనే నాలుగు నుండి ఏడు రూపాయిలకు మించకుండా పెట్ట మని మేము సవరణ యిచ్చివున్నాం. దానిని ప్రభుత్వం అంగీకరించాలి. 'Rainfed' అనే దానికి నిర్వచనం చెప్పడంలేదు ఈ సవరణను యిప్పుడు అంగీకరిస్తే ప్రభుత్వం యొక్క Prestige కేమీ భంగం కలగదు ఒక చేత్తో యిచ్చినట్లు రెండవ చేత్తో లాక్కున్నడానికి ప్రయత్నించడం న్యాయంకాదు అనేక పర్యాలు మాట చెప్పాను దీనిని అంగీకరించవలసిందిగా మరొక సారి కోరుతున్నాను. గెజిట్ నోటిఫికేషన్‌కు సంబంధించి, జిల్లా గెజిట్‌లో వేస్తే సరిపోతుంది అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించమని మేము అంటున్నాము. దీనివలన అందరు చూడడానికి అవకాశం కలుగుతుంది. జిల్లా గెజిట్ సక్రమంగా రాదు. ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ కూడా రావలసిన సమయానికి 18 రోజుల తరువాత వస్తున్నది. దీనిని ఆంధ్ర ప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించాలని మా సవరణవున్నది. దానిని కూడా అంగీకరించవలసిందిగా కోరుతున్నాం ఒక్కసారి నూటికి నూరు పాళ్లు పెంచడానికి మేము వ్యతిరేకం. రెండవ కేటగిరీలో 20 ఎకరాలకుమించిన చెరువులు అన్నీ నూటికి నూరు అని గాకుండా నూటికి 50 కి తగ్గించాలని మేము కోరుతున్నాం. అదే విధంగా చిన్న కుంటలను నూటికి 50 అన్నారు. దానిని నూటికి 25 ను తగ్గించవలయునని మా సవరణ వున్నది.

మరొక పర్యాయం మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను కె. ఎల్. నరసింహా రావు యిచ్చినది 30వ సవరణ వున్నది

"Notwithstanding anything contained in this or other Act in force, in the cases where an additional maximum rate of assessment than tha prescribed under clause 4 is already being collected, if any, the same shall be reduced to that extent" మంత్రిగారు మా వుద్దేశమిదే అంటున్నారు. క్లాజులో ఏది మాగ్జిమం అని చెప్పామో దానికిమించి యిప్పుడే వసూలు చేస్తూన్నారుకూడ, మాగ్జిమం వుండేలా తేవడమే మా ఉద్దేశం అని పదేపదే చెబుతున్నారు మేము యిచ్చిన సవరణ లీగల్‌గా వుండవలసిన భాషలో లేకపోవచ్చు, లేకపోతే సరైన భాషలో పెట్టాలి. అడిషినల్ అసెస్మెంటులో మాగ్జిమం వస్తుందని క్లియరుగానే వున్నది. ఇంతకంటె అదనంగా వసూలు చేస్తుంటే అది కూడ మాగ్జిమంలోకే వస్తుంది అనేది యిందులో కనిపించడంలేదు. మంత్రి గారి వుద్దేశాన్ని మేము శంకించటంలేదు కాని లా చేసేటప్పుడు క్లియర్‌గా వుండాలి. ఇప్పటికైనా దానిని ఆలోచించాలని కోరుతున్నాను. తెలంగాణాలో రేషనలైజేషన్ ఏవిధంగా జరుగుతోంది ? తెలంగాణాలో తాలూకాల వారీగా 20 ఎకరాలలోపు వుండే కుంటలన్నిటికి సంబంధించి నేను వర్క్ అవుట్ చేశాను. వాటిని మంత్రి గారు కూడ పరిశీలించాలని కోరుతున్నాను. కరీంనగర్ జిల్లాలో మాకు లెక్కలిచ్చిన అన్ని తాలుకాలలోను మూడు నెలల్లోపల సప్లయి వుండే 20 ఎకరాల కుంటల భూముల విషయం చూచినట్లయితే 7–12 రూపాయల రేటు ఉన్నది. నిజామాబాదు జిల్లా భాన్సువాడలో 8–12 రూపాయలున్నది. మదునూరులో 8–10 రూపాయలుంటుంది. కామారెడ్డిలో 8–12 రూపాయలుంటుంది మెదక్ జిల్లా నర్సాపూర్‌లో 8–15 రూపాయలవరకు వున్నది.

నారాయణఖేడ్‌లో 8-15 రు. లు వున్నది ఆదోల్‌లో 12-20 రూపాయలున్నది. జహీరాబాద్‌లో 16-20 రు లు వున్నది వరంగల్‌లో మానుకోటలో 9 రు ల పైనే వున్నది 20 ఎకరాలలోపు కుంటలకు చేట్సు యీ విధంగా వున్నాయి. ఒక్క జనగాంలో రెండు సర్కిల్స్‌లో తప్ప మిగతా చోట్ల 3-5 రూపాయలున్నట్లు యిచ్చారు. నేను అక్కడ నుంచి వచ్చిన కొంతమందిని కనుక్కుంటే ఎక్కడా 8-9 రూపాయలకు తక్కువలేదు, ఆ కాగితంమీద లెక్కలు ఏలా వచ్చాయో, అవి సవ్యంగా వున్నాయో లేదో తేలిస్తేగాని చెప్పడం కష్టం అన్నారు. జనగాంలో కాడకంట్లహాల్కా, యింకొక హాల్కా తప్ప మిగతాచోట్ల 3-5 రూపాయలున్నాయి ఖమ్మం తాలుకాలో 10 రూపాయలుంది. బూరుగంపాడులో 6 రు. లు, కొత్తగూడెంలో 5-6 రు. లు, మధిరలో 8-10 రు. లు ఎల్లందులో 8-10 రు లు, హైదరాబాదులో 11-20 నయాపైసలు వున్నది మహబూబ్‌నగర్ విషయంలో మేము వర్కవుట్ చేయలేకపోయాము. అక్కడకూడ మిగిలిన వాటికంటె తక్కువ వుండదు నల్లగొండలో 7—10 రు లు, సూర్యాపేటలో 7—9 రు.లు, హుజూర్‌నగర్‌లో 7—13 రు లు, దేవరకొండలో 7—12 రు.లు, భువనగిరిలో 7—10 రు లు, మిరియాలగూడెంలో 8—14 రు.లు,వున్నది దాదాపు తెలంగాణాలో ప్రతి తాలూకాలోకూడ 20 ఎకరాల లోపలవున్న కుంటలకు యీనాడు 7—10 రూపాయలు వసూలు చేస్తుంటే ఇప్పుడు అన్నిటికీ కూడ 12 రూపాయలకు చేరుతుంది 8—10 వున్నట్లయితే 12 అవుతుంది. ఎక్కువ తక్కువ అనే విచారం లేకుండా అంతా 12 యిచ్చుకోవచ్చు అనవచ్చు. పెరుగుదల వంద పర్సంటుకాదు, 50 పర్సంటేకదా అనికూడ అనవచ్చు. కాని, ఏమి న్యాయం? 20 ఎకరాలలోపు వున్న కుంటలకు మినిమం 12 రూపాయలు చేసే విధానం ఏమిటి? మాగ్జిమం అన్నారుకాని, అది మినిమం అయిపోతుంది, స్టాండర్డ్ అయిపోతుంది. తెలంగాణాలో రెండవ రేటుగిరీక్రింద చెరువులకు కూడ 9—15 రు లు, వుంటుంది. కొన్నిటిలో 17—20 రూపాయలు కూడ వుంటుంది. 20 ఎకరాలు దాటిన చెరువులన్నిటికీ మాగ్జిమం 15 రు లు, అవుతుంది. రెండవ ప్రక్క తెలంగాణాలో రాబోయే మూడు రేట్లు. ఒకటి, 12 రు.లు, రెండు 15; మూడు 20—26 రు లు, అవుతుంది ఈ బిల్లువల్ల (మంత్రిగారి ఉద్దేశం అది కాకపోయినా) తెలంగాణాలో యిదివరకే ఎక్కువ వున్న ప్రతి తాలూకాలో కూడ ప్రతి రేటుగిరీ చెరువు క్రింద మాగ్జిమం అమలులోకి తేబోతున్నారు ఆంధ్ర ప్రాంతంలో వెస్ట్ గోదావరి, ఏలూరు తాలూకాలో 20 ఎకరాల లోపున వున్న కుంటకు 2½ నుంచి 5 రు.లవరకు వున్నది 50 పర్సంటు ప్రకారం రు.లు 6 అవుతుంది. అది 7, 8 రు.లు అవుతుంది. గూడెంలో కూడ మూడు నుంచి 5 రూపాయలున్నది. ఇదికూడ 7-8 రు.లు అవుతుంది. శ్రీకాకుళం జిల్లాలో 4—5 రు.లు వున్నది. 20 ఎకరాలలోపు వున్నవాటికి గుంటూరులో 3—5 రూపాయలు వున్నది. ఇవన్నీకూడ 50 పర్సంటు ప్రకారం రు.లు 6 అవుతుంది. కొన్ని రెండవ రేటుగిరీక్రింద వచ్చాయి. 9—15 రూపాయల రేటుక్రింద వచ్చే భూములు అరలకోలది ఎకరాలున్నాయి. ఆంధ్రప్రాంతంలో 3—5 రేటు వున్నది. 9

రూపాయలు అవుతుంది కొన్నికొన్ని స్థలాల్లో తక్కువగా వున్నచోట మూడు నాలుగు రెట్లు పెరిగే ప్రమాదం వున్నది ఇదివరకు ఎక్కువ రేటు వున్న అందరికీ మాగ్జిమం రేటు అవుతుంది ఇది న్యాయంకాదు. పంటలు పండే పరిస్థితికూడ వాస్తవం కాదు. ఈ సందర్భంలో ఆంధ్ర తెలంగాణా తత్వాన్ని దేశంలో రెచ్చ గొట్టడానికి కావలసినంత పునాది వేస్తున్నారని నేను హెచ్చరించక తప్పదు. ఏదో విధంగా, ఏదో వాదనచెప్పి చేయాలనుకొంటున్నారుగాని, నాకు తెలుసు, నేను ఆధారం లేకుండా చెప్పడంలేదు ఈ బిల్లు ఆంధ్ర తెలంగాణా తత్వం తెచ్చి, తగాదాలు తేవడానికి మార్గం అవుతోందని హెచ్చరించక తప్పదు. అది వారి వుద్దేశం అయినా కాకపోయినా తెలంగాణా చెరువుల క్రింద 10, 15, 28 రూపాయలు అవుతున్నప్పుడు అదేరీతిగా పంటలు పండుతున్న ఆంధ్రప్రాంతంలో కూడ వేస్తాము అంటే అది వేరుమాట ఆరు నెలల్లో యింకొక బిల్లు తెచ్చి ఆంధ్రప్రాంతంలోకూడ తక్కువ వున్నచోట పెంచుతాము అంటే ఇక నేను వేరే చెప్పగలిగిందేమీ లేదు అట్లా చేస్తే ఆంధ్రప్రాంతంవారు, ఇక్కడివారు— అంతాకలిసి ఒకేదరంగా దెబ్బలాడి తగ్గించుకోడమో ఏమిటో—క్రిందామీదా పడవలసివస్తుంది. ఈ బిల్లువల్ల తెలంగాణాలో ప్రతి చెరువుక్రింద భూములకు మాగ్జిమం వరకు పెరుగుతుంది. ఆంధ్రలో మూడు నాలుగు రెట్లు పెరిగి అసంతృప్తి వస్తుంది. ఈ ప్రభుత్వం భూస్వాముల తరుపున నిలబడి వారిమీద ఎక్కువ పన్నులు పడకుండా చూస్తూ, చిన్నవారిమీద అదనంగా వేస్తోంది కాబట్టి మనమిద్దరం కలిసి కృషిచేయాలనుకునే స్థితి వస్తుంది. లేకపోతే యిది ఆంధ్ర తెలంగాణా తత్వానికి దారితీస్తుంది. 20 ఎకరాలలోపు అయితే 12 రూపాయలవరకు, వంద ఎకరాల లోపు అయితే యీ కేటగిరిక్రింద పది రూపాయలకు మించి వుండకూడదు, 5 రుల లోపలే వుండాలని చెబుతున్నాము. అట్లా చేస్తే యిప్పుడే ఎక్కువ వున్నవారికి పెరగకుండా వుంటుంది. ఈ విధంగా చేయకపోతే లేనిపోని గొడవలు తేవడానికి ప్రభుత్వం పూనుకుంటోందని హెచ్చరిక చేయవలసి వుంటుంది. రెమిషన్సు, సెస్సులు మిగిలిన విషయాలగురించి చెప్పాము మేము చెప్పే ముఖ్యమైన విషయాలను ప్రభుత్వం ఆలోచించాలి శాసన సభవేదికలో ప్రభుత్వం అనేకపర్యాయాలు చెప్పినట్లు ఇప్పుడే మాగ్జిమంకంటే అదనంగా వున్నవారు అంతకంటె ఎక్కువ కట్టనవసరం లేదని స్పష్టంగా బిల్లులో నిర్వచనం చేయాలని కోరుతున్నాను. రెయిన్‌ఫెడ్ అనేదానికి విలువ లేకుండా రెయిన్‌ఫెడ్ అనే దానిని నిర్వచించడం జరిగింది లేనిపోని గొడవలకు దారితీయకుండా స్థానిక గెజిట్‌లోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లోకూడ ఏ చెరువుక్రింద ఎంత రేటో డిక్లేరు చేస్తేనే కొంతవరకైనా గొడవలు లేకుండా వుంటుంది. రెండవ కేటగిరి, మూడవ కేటగిరి క్రింద 5—10 రూపాయలకు మించి లేకుండా సర్దాలని కోరుతున్నాను. మిగిలినవి కూడ కనీసం 5 రూపాయలకు తగ్గించి, మాగ్జిమం కూడ తగ్గించవలసివుంటుందని మా సవరణ దీనికి ఏమి సమాధానం చెబుతారో— ఆలోచించవలసివుంటుంది

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి —అధ్యక్షా, 4 వ క్లాజు-సబ్ క్లాజులు 2, 3 పైన దాదాపు 14 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు, 14 మంది గౌరవ

